సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

గురువారం • 24 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 180 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow

www.leaderepaper.com

www.facebook.com
/leaderramanamurthy/

www.twitter.com
/leaderramanamurthy/

తొలి వన్డే టీమిండియాదే



నేపియర్: టీమిండియా–కివీస్ మధ్య జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో కోహ్లీ సేన బోణీ కొట్టింది. తొలి వన్డేలో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 156 పరుగుల లక్ష్యాన్ని 34.4 ఓవర్లలోనే ఛేదించింది. భోజన విరామం తర్వాత మైదానంలోకి వచ్చిన భారత బ్యాట్స్‌మెన్ అస్తమిస్తున్న సూర్యుడి కిరణాలను తట్టుకోలేకపోయారు. ఫలితంగా మ్యాచ్‌ను 30 నిమిషాలు పాటు నిలిపేశారు. దీంతో డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం మ్యాచ్‌ను 49 ఓవర్లకు కుదించి టీమిండియాకు 156 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ధావన్ అర్ధశతకం చేయడంతో ఛేదనలో టీమిండియా పెద్దగా కష్టపడాల్సిన అవసరం రాలేదు.

ఊరు సొమ్ము..
నారా భజన
హద్దులు దాటిన బాబు దుబారా

(ప్రత్యేక ప్రతినిధి)

తెలుగుదేశం అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైఖరి చాలా చిత్రంగా ఉంటుంది. తెల్లారి లేస్తే బీద అరుపులు అరిచే బాబు గారు ఆర్భాటంలో మాత్రం ఎక్కడా తగ్గరు. ఆయన పోకడలన్నీ ప్రత్యేకంగానే ఉంటాయి. విజయవాడ నుంచి రాజమండ్రి రావాలంటే ప్రత్యేక విమానం, ఏ జిల్లాకు వెళ్లాలన్నా కూడా విహంగ విహారం. ఇక, ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఎన్ని మార్లు ఆయన పర్యటించి వచ్చారో చెప్పాలంటె పెద్ద కథే అవుతుంది. ఆ మధ్యన తేలిన ఓ లెక్క ప్రకారం చూసుకున్నా బాబు గారి అయిదేళ్ల విదేశీ పర్యటనల ఖర్చు అక్షరాల వంద కోట్ల పై మాటగానే ఉంది. ఇవన్నీ ఇలా ఉంటే చిన్న కుటుంబం చింతలేని కుటుంబమని చెప్పుకునే బాబు గారికి అటు అమరావతి, ఇటు హైదరాబాద్, ఢిల్లీలలో బంగళాలు ఉన్నాయి. వాటికి అయ్యే ఖర్చు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచే పద్దు రాసేస్తున్నారు. ఒకటి కాదు, రెండు కాదు అక్షరాలా కోట్ల రూపాయలు ఈ విధంగా ఏపీని ఏలే ప్రభువుల కోసం పేదల పన్ను సొమ్ము నుంచి లాగేస్తున్నారు. చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన కోసం అమరావతి ఉండవల్లిలో అధికార నివాసం ఉంది. ఇది చాలదన్నట్లుగా హైదరాబాద్ లేక్ వ్యూ అతిథి గృహంలో చంద్రబాబు క్యాంపు ఆఫీసుగా ఉంది. ఇక, హైదరాబాద్‌లోనే కోట్ల



రూపాయలు ఖర్చు పెట్టి చంద్రబాబు కుటుంబానికి ఇల్లు నిర్మించారు. అలాగే, మరో రెండు మూడు చోట్ల కూడా హైదరాబాద్‌లో బాబుకు బంగళాలు ఉన్నాయి. ఇక, ఢిల్లీలో కూడా చంద్రబాబు క్యాంపు ఆఫీసు పేరిట మరో బంగళా ఉంది. వీటన్నిటికీ పెడుతున్న ఖర్చు మాత్రం అచ్చంగా ఆంధ్రులదే. ఢిల్లీలో ఉన్న భవనానికి రూ. 5.26 కోట్లు పెట్టి నిర్మించారు. అలాగే, అమరావతిలోని ఇంటికి రూ. 2.6 కోట్లు ఖర్చు చేశారు. ఇక హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో చంద్రబాబు తన ఇంటిని 94 లక్షలతో నిర్మిస్తున్నారు, ఇది మినీ సెక్రటేరియేట్‌గా వుంటుంది. ఇవన్నీ బంగాళాలైతే వీటి నిర్వహణకు అయ్యే ఖర్చు తడిసిమోపెడవుతోంది. మరి, ఆ ఖర్చు అంతా సర్కార్ సొమ్ము నుంచే వాడేస్తున్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ లోని తన నివాసానికి సెక్యూరిటీ సిబ్బంది కోసం 59 లక్షలు, వాటర్ బిల్లుకు మూడు లక్షలు ఖజనా నుంచి ఖర్చు పెట్టినట్టు తేలింది. విభజన తరువాత ఏపీ సీఎం హైదరాబాద్‌లో పాలన సాగించేందుకు ఉమ్మడి రాజధానిలో లేక్ వ్యూ అతిథి గృహాన్ని చంద్రబాబుకు కేటాయించారు. దీనిని చంద్రబాబునాయుడు తన అవసరాలకు తగినట్లుగా ఆధునీకరించుకున్నారు. దానికి అయిన ఖర్చు అక్షరాల రెండు కోట్ల 66 లక్షల పై చిలుకు అయింది. అలాగే, ఖైరతాబాద్‌లోని ఏపీ ప్రభుత్వ సచివాలయాన్ని బాబు సీఎం అయిన కొత్తల్లో మరమ్మతులు చేయించి దాన్ని తనకు ఆనుకూలంగా

మిగతా 2లో

చిన్న చూపు చూస్తే పెద్ద దెబ్బే!
టీడీపీకి
రెడ్డి సిగ్నల్

(ప్రత్యేక ప్రతినిధి)

తెలుగుదేశం పార్టీకి విశాఖ జిల్లాలో బలమైన ఓ సామాజిక వర్గం రెడ్ సిగ్నల్ చూపిస్తోంది. జిల్లాలో తాము బలంగా ఉన్నామని, తమను కూడా గుర్తించాలంటూ హెచ్చరికలతో కూడిన విన్నపాలను పంపుతోంది. టీడీపీ అంటే ఒక సామాజిక వర్గానికి చెందిన పార్టీగా కాకుండా అందరినీ సమాదరించాలని కోరుతోంది. ఇంతకీ విషయమేంటంటే విశాఖ జిల్లా టీడీపీలో కొన్ని ఏళ్ళుగా రెడ్డి కులస్థులకు ఎటువంటి ప్రాధాన్యత లేదు. దాంతో వారు పార్టీ అధినాయకత్వం మీద గుర్రుమీదున్నారు. విశాఖ జిల్లాలో రెడ్డి సామాజికవర్గం గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. ముఖ్యంగా అర్బన్ జిల్లాలో వారు ప్రభావం చూపించే స్థితిలో ఉన్నారు. విశాఖ నగరంలో రెడ్లు మంచి పట్టు సంపాదించుకున్న వారే. వ్యాపారం నిమిత్తం ఇక్కడకు వచ్చిన వారంతా తదనంతర కాలంలో రాజకీయాల్లోనూ రాణించారుతాజా గణాంకాల ప్రకారం చూసుకుంటే మూడున్నర లక్షల పై చిలుకు రెడ్లు ఉన్నారని చెబుతున్నారు. ఇలా అంగబలం, అర్ధబలం దండిగా కలిగిన రెడ్డి వర్గానికి టీడీపీలో ఎమ్మెల్యే, ఎంపీ వంటి కీలకమైన పదవులకు చాలా కాలంగా ఎంపిక చేయడంలేదన్న అసంతృప్తి ఎక్కువగా ఉంది. అదే ఇపుడు ఎన్నికల వేళ కొత్త రగడకు దారిస్తోంది. టీడీపీని అన్న నందమూరి తారకరామారావు స్థాపించిన రోజుల్లో విశాఖ జిల్లాలో రెడ్డ్డిలకు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత ఉండేది. టీడీపీ ఏర్పాటైన రోజుల్లో విశాఖ అర్బన్ జిల్లాలో కూడా రెడ్డిల రాజకీయ ప్రాబల్యం బాగా ఉండేది. అప్పట్లో విశాఖ కార్పోరేషన్ మేయర్ పదవిని బీజేపీకి చెందిన ఎన్ఎస్ఎన్ రెడ్డి నిర్వహించేవారు. అదే విధంగా పెద్ద సంఖ్యలో కార్పోరేటర్లు కూడా రెడ్డి సామాజిక వర్గం నుంచి ఉండేవారు. టీడీపీ రాకతో కొత్త నీరు రావడంతో రెడ్ల ప్రాబల్యానికి టీడీపీలో పెద్దగా అవకాశాలు లేకుండా పోయాయి. ఇక, టీడీపీలో గతంలో కొవ్వూరు గంగిరెడ్డి సుదీర్ఘ కాలం సేవలు అందించి విశాఖ అర్బన్ జిల్లా పార్టీ అధ్యక్షునిగా, విశాఖ నగరాభివృద్ధి సంస్థ చైర్మన్ గా, విశాఖ రెండు అసెంబ్లీ సీటు నుంచి ఎమ్మెల్యేగా కూడా పోటీ చేశారు. ఆయన చనిపోయిన తరువాత టీడీపీలో రెడ్ల ప్రాతినిధ్యమే అసలు లేకుండా పోయింది. ఇక, విశాఖలో చూసుకుంటే రెడ్లు రాజకీయంగా కీలకమైన భూమిక పోషించిన సందర్భాలు అనేకం కనిపిస్తాయి. కాంగ్రెస్ నుంచి టి సూర్యనారాయణరెడ్డి, టీ సుబ్బరామిరెడ్డి వంటి వారు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా చక్రం తిప్పారు. అదే విధంగా, 2004లో కాంగ్రెస్ తరపున నేదురుమల్లి జనార్ధనరెడ్డి లోక్‌సభ సభ్యులుగా గెలిచారు. అప్పట్లోనే పెందుర్తి ఎమ్మెల్యేగా తిప్పల గురుమూర్తిరెడ్డి ఎన్నికయ్యారు. ఇక, వైఎస్సార్ హయాంలో ఐటి కార్పొరేషన్ చైర్మన్‌గా కొయ్య ప్రసాదరెడ్డి, గిడ్డంగుల శాఖ చైర్మన్‌గా సత్తి రామకృష్ణారెడ్డి వ్యవహరించారు. గతసారి గాజువాక నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా తిప్పల నాగిరెడ్డి పోటీ చేశారు. ఈ దఫా కూడా ఆయనకు టిక్కెట్ ఇచ్చేందుకు ఆ పార్టీ సిద్దంగా ఉంది. భీమిలి మునిసిపాలిటీ తీసుకుంటే చైర్మన్లుగా కాంగ్రెస్ పార్టీ నుంచి శైలేంద్రరెడ్డి, పట్టాభి రామిరెడ్డి ఎన్నికై సేవలు అందించారు. ఇపుడు వైసీపీలో విశాఖను నోడల్ జిల్లాగా తీసుకున్న వి విజయసాయిరెడ్డి కూడా ఆ సామాజికవర్గం నుంచి సేవలు అందిస్తున్నవారే. ఈ నేపథ్యంలో చూసుకుంటే ప్రధానమైన రాజకీయ పార్టీలలో టీడీపీ తప్ప మిగిలినవారంతా రెడ్లకు విశేష ప్రాధాన్యతను కల్పిస్తున్నానే చెప్పాలి. గంగిరెడ్డి తరువాత మాత్ర్ టీడీపీలో రెడ్లకు ఎటువంటి అవకాశాలు లేవని అంటున్నారు. దీంతో, రెడ్డి సామాజికవర్గం తమకు అవకాశాలు కల్పించాలంటూ ఆ పార్టీ పెద్దలకు విన్నపాలు చేసుకుంటోంది. టీడీపీ

మిగతా 2లో

ఆర్మీ ఉద్యోగిని చావగొట్టినా...
హత్య చేసేందుకు కుట్ర... అయినా పోలీసులు పలకరే...
నిందితులకు ఎమ్మెల్యే అండ... న్యాయం చేయాలంటున్న బాధితులు





విశాఖపట్నం/అనకాపల్లి, న్యూస్‌లీడర్: విశాఖ జిల్లా అనకాపల్లిలో దారుణం జరిగింది. సంక్రాంతికి కుటుంబంతో సరదాగా గడుపుదామని సెలవులో వచ్చిన ఆర్మీ ఉద్యోగిపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడింది ఓ గ్యాంగ్. పాతకక్షలతో కర్రలు, రాళ్ళతో కొట్టారు. బట్టలు ఊడదీసి ఛాతి, ఉదరభాగాల మీద చితకబాదారు. దాంతో, ఆ దెబ్బలకు ఆర్మీ ఉద్యోగి రక్తపు మడుగులో కొట్టుమిట్టాడి కిందపడిపోయాడు. చనిపోయాడని బావించిన దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. పది మంది కలిసి ఈ దుర్మార్గానికి ఒడిగట్టారు. ఇంత జరిగినా పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోలేదు. అసలు సూత్రధారుల వెనుక స్థానిక ఎమ్మెల్యే అండదండలు ఉండడంతో పోలీసులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఎమ్మెల్యే ఒత్తిడి, స్థానిక నేతలు లాబీయింగ్‌తో పోలీసులు ఈ కేసు విషయంలో మొత్తబడినట్లు సమాచారం. అనకాపల్లి కోట్నివీధికి చెందిన వసాధి శ్యామలరావుపై జరిగిన దాడి ఘటన వివరాలిలిలా ఉన్నాయి. శ్యామలరావు ఆర్మీలోని ప్రస్తుతం అస్సాం టింగ్‌జామ్‌లో సిపాయి (ఎస్ఈపీ. 14686281. డబ్ల్యూ)గా పనిచేస్తున్నాడు. సంక్రాంతికి తన కుటుంబ సభ్యులతో గడుపుదామని స్వస్థలమైన అనకాపల్లికి 27 రోజుల సెలవుపై ఈ నెల 13వ తేదీన ఇంటికి వచ్చాడు. శ్యామలరావుకు భార్య, పాప, బాబు ఉన్నారు. 18వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో పాప ఐశ్వర్యకు జ్వరం ఎక్కువగా ఉండడంతో టానిక్ తీసుకురావడానికి శ్యామలరావు తన స్కూటీపై నాలుగు రోడ్లు జంక్షన్‌కు వెళ్లాడు. ఇంటికి తిరిగి వస్తుండగా ఎన్టీఆర్ స్టేడియం వద్దకు వచ్చేసరికి వేల్పుల వీధికి చెందిన పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గొర్లి శేఖర్ తన వాహనాన్ని అడ్డగించాడు. గతంలో పెట్టిన కేసును విత్‌డ్రా చేసుకోమని గొడవకు దిగాడు. అతనితో పాటు స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి వాకాడ నర్సింగరావు, బొద్దపు ప్రసాద్, వేల్పులవీధికి చెందిన

మిగతా 2లో

ఫిబ్రవరి 19న మాదిగల
విశ్వరూపమహాసభ

మాదిగల గొంతుకోసిన చంద్రబాబు

కులాల మధ్య చిచ్చుపెట్టి గద్దెనెక్కిన టీడీపీ ప్రభుత్వం

మాదిగల విశ్వరూపం చూపిస్తాం

మాదిగరిజర్వేషన్ పోరాటసమితీ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ

2లో



ట్రాఫిక్ రూల్స్‌కు టీ బ్రేక్ !







కంచె చేను మేయడమంటే ఇదే... ద్వారాకానగర్ జంక్షన్‌లో రోడ్డు ప్రక్కగా ఆగివున్న కారును నిబంధనలను ఉల్లంఘించి పార్కింగ్ చేసారని కేసు బుక్‌చేసి ఆ కారును తరలించడానికి తెచ్చిన ట్రాఫిక్ జీపును ఇలా రోడ్డు మధ్యలో నిలిపి వేసి ట్రాఫిక్ సిబ్బంది కులాసాగా టీ తాగుతున్నారు. ట్రాఫిక్ సిబ్బంది వాహనాలకు రూల్స్ వర్తించవా అని పలువురు ఆశ్చర్యపోయారు. -న్యూస్‌లీడర్, విశాఖపట&ం

జగమేమాయ!



పటిష్టంగా కాలుష్య చట్టాలు
మంత్రి శిద్దా రాఘవరావు



ఎన్ఎడి, న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి జల వాయు , మరియు పర్యావరణ చట్టాలను అమలు పరచే క్రమంలో ప్రయోగశాల ప్రాముఖ్యత ఎంతో ఉంది అని మంత్రి సిద్ద రాఘవయ్య పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధునిక క్షేత్రీయ ప్రయోగశాలను ప్రారంభించారు .సుమారు రూ 20 కోట్ల రూపాయల వ్యయంతో ప్రపంచబ్యాంకు సహాయంతో

మిగతా 2లో

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | గురువారం 24-1-2019

పటిష్టంగా కాలుష్య చట్టాలు

(మొదటిపేజీ తరువాయి)

ఈ ప్రయోగశాలను ప్రారంభించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ క్షేత్రీయ ప్రయోగశాల ద్వారా ఆధునిక పరికరాలతో ఆధునికంగా నిర్మాణం చేపట్టామని ఈ సందర్భంగా పేర్కొన్నారు .ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి విశాఖపట్నంలో అత్యంత ఆధునిక పరికరాలతో నవీనకరించడమైనదని సౌకర్యాలతో కాలుష్య కారక పదార్థాల విశ్లేషణ కొన్ని పరిమితులకు లోబడి ఉండేవని ప్రస్తుతం సమకూర్చుకున్న అదనపు పరిశ్రమలు మరియు సౌకర్యాలతో వివిధ కాలుష్యకారకాలను అత్యంత సూక్ష్మ పరిమాణంలో ఈ ప్రయోగశాల ద్వారా విశ్లేషించ వచ్చుని, గాలి, నీటి స్వచ్ఛత విశ్లేషణకు మరియు వాటి కాలుష్య కారక మూలాలను అత్యంత ఖచ్చితంగా గుర్తించడానికి ఈ ఆధునిక ప్రయోగశాల ఉపయోగపడుతుందని పేర్కొన్నారు మిక్కిలి కాలుష్య కారకాలు ఉదాహరణకు డయాక్సిన్ మరియు ఫ్యూరాన్స్ వంటి క్యాన్సర్ కారకాలను అత్యంత సూక్ష్మ పరిమాణంలో ఈ ప్రయోగశాల ద్వారా పరిగణించి వచ్చుని పేర్కొన్నారు .ఈ ప్రయోగశాలలో నూతనముగా హెచ్చార్, జెసి ,ఎంఎస్ ఎల్ ,సీ ఎం ఎస్ ,ఐసిపి ఎం ఎస్ ఐ సి ఓఎక్ష్ ,మెర్కురీ ఎలైన్ వంటి పరికరాలు సంచార ప్రయోగశాలలు మరిన్ని అదనపు సౌకర్యాలు సమకూర్చడం మైనదని సందర్భంగా పేర్కొన్నారు .తదనంతరం మంత్రి వారి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ జీవనవిధానంలో ఒక అధ్యయనంగా భావించి కాలుష్య రహిత సమాజాన్ని స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు .నూతనంగా ఆధునీకరించబడిన ఈ ప్రయోగశాలలో డయాగ్నిసిస్ మరియు ఫ్యూరాన్స్ పీసీ ఐలు కర్బన సమ్మేళనాలు అత్యంత సూక్ష్మ పరిణామాలలో భారీ లోహాలు పురుగు మందుల అవశేషాలు మెర్కురీ పాదరసం యాంటీ బయోటిక్స్ ,రెచ్చ బిలిటీ అధ్యయనాలు అత్యంత సూక్ష్మ పరిణామాలలో నీటిలో ఉండే ఆయాలు గాలిలో ఉండే సూక్ష్మ రేణువులు విషవాయువులు మరియు భార లోహాలు మొదలుకు కాలుష్య కారకాలను ఈ ప్రయోగశాల ద్వారా కాలుష్య కారకాలను విశ్లేషించ వచ్చుని అభిప్రాయపడ్డారు .మరియు ఈ ప్రయోగశాలలో నదులు చెరువులు సరస్సులు భూగర్భ జలాల నీటి నాణ్యత సమగ్ర విశ్లేషణ సముద్ర జలాల కలుషిత కారకాల అధ్యయనము నీటిలో కొలిఫాం బ్యాక్టీరియా అధ్యయనము పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థ జలాల సమగ్ర విశ్లేషణ పరిశ్రమల నుండి వెలువడే ప్రమాదకర ఘన వ్యర్థాల విశ్లేషణ పరిశ్రమల చిమ్నీల నుండి వెలువడే వత్సవాయిలోను విశ్లేషణ చేయవచ్చున్నారు వీటితో పాటుగా గాలి మరియు నీటి నాణ్యత అధ్యయనము నిరంతర గాలి నాణ్యత అధ్యయనం కొరకు ఆధునిక సంచార ప్రయోగశాలలు కూడా సమకూర్చడం మైనదని ఈ సందర్భంగా నా పేర్కొన్నారు ఈ ఆధునిక శాస్త్రీయ ప్రయోగశాలలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ చట్టాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి దోహద పరచడమే కాకుండా భవిష్యత్తులో పరిశోధన మరియు అభివృద్ధి రంగంలో ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు .తదానంతరం ఇరువురు మంత్రులు కలిసి కాలుష్య నియంత్రణ మండలి బ్రోచర్ విడుదల చేసి సంచార ప్రయోగశాలలను జెండా ఊపి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో పాలసీ నియంత్రణ అధికారులు వివేకానంద రామచంద్రయ్య, రాహుల్ పాండే, ఫారెస్ట్ అధికారులు భాస్కరరావు ,చైర్మన్ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి బీఎస్ఎస్ ప్రసాద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్యావరణ అడవులు శాస్త్ర మరియు సాంకేతికశాఖ జి అనంత రామ్ ,సభ్య కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వివేక్ యాదవ్ ముకుందరావు ,శ్రీనివాస్ లక్ష్మీనారాయణ మూర్తి మరి సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

ఆర్మీ ఉద్యోగిని చావగొట్టినా...

(మొదటిపేజీ తరువాయి)

అమరపల్లి కృష్ణాజీ, కొప్పోజు చిన్న అలియాస్ గోల్డ్ చిన్నతో పాటు మరికొంతమంది కలిసి దాడి చేశారు. కర్రలతో, రాళ్ళతో కొట్టారు. తలపైన, కంటిపైన, చాతిపైన చితకబాదారు. వంటిపై వున్న బట్టలు పూర్తిగా తొలగించి విచక్షణరహితంగా, క్రూరాతిక్రూరంగా గాయపరిచి హతమార్చేందుకు సిద్ధపడ్డారు. ఈ ఘటనలో శ్యామలరావు చనిపోయాడని బావించిన దుండగలు అక్కడి నుంచి పరారయ్యారు. స్పృహ కోల్పోయిన శ్యామలరావు తిరిగి మెలుకునే సరికి అనకాపల్లి ఆస్పత్రిలో ఉన్నాడు. 108 ద్వారా ఆస్పత్రిలో చేరినట్టు తెలుసుకున్నాడు. విషయం తెలుసుకున్న తన భార్య అనకాపల్లి టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి చూశారు. ప్రాణాపాయ స్థితిలో వున్న శ్యామలరావును పోలీసులు వచ్చి చూశారు.బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సీఐ వి.శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు.

గత ఏడాది కూడా...

గత ఏడాది ఆగస్టు 28న రాత్రి 11.30 గంటల సమయంలో తాకాశి వీధిలోని ఆంజనేయస్వామి గుడి వద్ద శ్యామలరావుపై వేల్పుల వీధికి చెందిన అమరపల్లి కృష్ణాజీ, వాకాడ కోటి, కరిమత్తుల శ్రీను, గొర్లి శేఖర్ దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలీసులు వీరిపై ఎఫ్ఐఆర్ నెం.190/2018 నమోదు చేశారు. అయితే రాజకీయ ఒత్తిళ్ళ కారణంగా నిందితులపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సంఘటన జరిగిన నేటికి ఐదు నెలలు గడిచినా నేటికి నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. దీనిపై కమాండర్ అధికారి ద్వారా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, అనకాపల్లి డీఎస్పీకి ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. తిరిగి మరలా శ్యామలరావుపై హత్యయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి ఎవరైనా వివరాలు తెలియజేస్తే వారికి శ్యామలరావుకు పట్టిన గతేపడుతుందని బెదింపులకు గురి చేశారు. వీధిలోని పెద్దలను కూడా బెదిరించారు. దీంతో స్థానికులు బెదిరిపోయి ఎప్పుడు ఏ ప్రాణహాని జరుగుతుందోనని భయపడుతూ ముందుకు రావడం లేదు.

అన్ని వేళ్లూ ఎమ్మెల్యే పైనే

నిజానికి ఎమ్మెల్యే అంటే ప్రజలను కాపాడాల్సిన బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధి, అటువంటి శాసనసభ్యుడు దేశానికి కాపుకాసే సైనికుని మీద దాడి జరిగితే పట్టనట్లుగా వ్యవహరించడం, పైగా, ఆయనపైన దాడి చేసిన గ్యాంగ్‌కు మద్దతుగా నిలవడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యేగా ఉంటూ ఈ రకమైన వైఖరేంటని ఏకంగా పీలా గోవింద సత్యనారాయణపైన జనంలోనూ నిరసన వ్యక్తమవుతోంది. శాంతి భద్రతలకు పేరు గాంచిన అనకాపల్లి పట్టణంలోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం నిందితులకు వత్తాసుగా ఎమ్మెల్యే వ్యవహరించడంతో ఇది ఏ రకమైన సందేశాన్ని ఇస్తుందని కూడా ప్రశ్నిస్తున్నారు. మొత్తానికి చూసుకుంటే ఆర్మీ ఉద్యోగిపై దాడి కాదు కానీ ఎమ్మెల్యే పరువు పూర్తిగా పోయిందని అంటున్నారు. ఇకనైనా సరిదిద్దుకునే చర్యలు చేపట్టి నిందితులను పోలీసులకు అప్పగిస్తే ఎమ్మెల్యే విలువ పెరుగుతుందని కూడా సూచిస్తున్నారు.

న్యాయం చేయండి...

బాధితుడు శ్యామలరావుపై జరిగిన రెండు సంఘటనలకు సంబంధించి బహిరంగంగా సాక్ష్యం చెప్పేందుకు వచ్చినవారిని బెదిరిస్తుండడంతో వీధిలో రహస్యంగా విచారణ జరిపించి న్యాయం చేయండి అంటూ వేడుకుంటున్నాడు. తనని బతకనివ్వమని తనకు సహకరించిన వారిని కూడా బెదిరిస్తున్నారని బహిరంగంగా చెబుతున్నారని, వీరిని నుంచి కాపాడమంటున్నాడు. తనతో పాటు వారి కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించండంటూ కోరుతున్నాడు.

వెంటనే ఈ కేసుకు సంబం ధించిన వారిపై చర్యలు తీసుకుని అరెస్టు చేసి తగిన శిక్ష విధించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నా డు. అంతే కాకుండా తాను మిలటరీలో ఉద్యో గం చేస్తుండడంతో ఉద్యోగం వదిలి కోర్టుకు హాజరు కావడం అవకాశం ఉండదని, ఈ కేసును తాను పనిచేసే ప్రదేశంలో కోర్టుకు బది లీ చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేయమని ప్రార్థిస్తున్నాడు. మరి, న్యాయం జరుగుతుందా..!

కాంగ్రెస్‌లో ప్రియాంకం

యూపీ తూర్పు ప్రాంతం జనరల్ సెక్రటరీగా నియామకం

లక్నో.: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ కుమార్తె, ప్రియాంకగాంధీ వాద్రా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఖాయమైంది. ఇప్పటి వరకు అడపాదడపా ఎన్నికల ప్రచారాల్లో పాల్గొన్న ఆమె ఇప్పుడు నేరుగా రాజకీయాల్లోకి వచ్చారు. ఉత్తర్‌ప్రదేశ్ తూర్పు ప్రాంతంలోని కాంగ్రెస్ విభాగం జనరల్ సెక్రటరీగా ఆమె నియమితులయ్యారు. యూపీ పశ్చిమ భాగంలోని కాంగ్రెస్ విభాగం జనరల్ సెక్రటరీగా జ్యోతిరాధిత్య సింధియాను నియమించారు. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ(ఆర్గనైజేషన్)గా కేసీ వేణుగోపాల్ నియమిస్తున్నట్లు అధిష్ఠానం ప్రకటించింది. ఫిబ్రవరి మొదటి వారం నుంచి ప్రియాంక గాంధీ తన బాధ్యతలను స్వీకరించనున్నారు. ఈ మేరకు ఏఐసీసీ ఓ ప్రకటనను విడుదల చేసింది. యూపీ తూర్పు



ప్రాంతానికి భాజపా తరఫు నుంచి సీఎం యోగి ఆదిత్యనాథ్ స్టార్ క్యాంపెయినర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రియాంక వాద్రాను ఇప్పుడు ఆయనకు వ్యతిరేకంగానే రంగంలోకి దించారు. ఎన్నికల వేళ ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రియాంక గాంధీ రావడంపై పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత మోతిలాల్ వోహ్రా మాట్లాడుతూ చాలా కీలక బాధ్యతలను ప్రియాంక గాంధీకి అప్పగించారని అన్నారు. యూపీ తూర్పు ప్రాంతాన్నే కాకుండా ఇతర ప్రాంతాల్లోను ఆమె ప్రభావం కనిపించనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇప్పటి వరకు ప్రియాంక తన తల్లి, సోదరుడి సొంత నియోజకవర్గాలైన రాయ్‌బరేలి, అమేథి ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచారాల్లో ఆమె పాల్గొన్నారు. అఖిలేశ్– మాయావతి పొత్తు నేపథ్యంలో యూపీలో ఎలాగైనా అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ప్రేమజంట ఆత్మహత్య...

ప్రేయసి మృతి... ప్రియుడి పరిస్థితి విషమం





మల్కాపురం, న్యూస్‌లీడర్: మల్కాపురం జయేంద్ర కాలనీలో ప్రేమ జంట ఆత్మహత్యకు పాల్పడ్డారు. దేవికి మరొక వ్యక్తితో నిశ్చితార్థం జరిగిన నేపథ్యంలో దుర్ఘటనకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ప్రేయసి దేవి(20) మృతిచెందగా పోలీసులు పోస్ట్‌మార్టంని మిత్తం కెజిహెచ్‌కు తరలించారు. ప్రియుడు అరవింద్ పరిస్థితి ప్రమాద కరంగా ఉండటంతో బంధువులు మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. అరవింద్ అలియాస్ భానుప్రశాంత్ కూలిపనులు చేసుకుంటూ జీవనంసాగిస్తుంటాడు. మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

టీడీపీకి రెడ్డి సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి)

విషయానికి వస్తే, విశాఖ జిల్లా టీడీపీ రాజకీయాల్లో కమ్మలు, కాపులు, యాదవులు, గవరలు, వెలమలు, రాజులు, బీసీ ఎసీ ఎస్టీ వర్గాలకు ప్రాధాన్యత ఉంది. వారి నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీలు వస్తున్నారు. ఒక్క రెడ్డి సామాజిక వర్గమే నిరాదరణకు గురి కావడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంప్రదాయం ప్రకారం ఒకపుడు విశాఖ 2గా ఉన్న విశాఖ ఉత్తరం సీటుని రెడ్లకు కేటాయించాలని వారు గట్టిగా కోరుతున్నారు. మరి అన్ని సామాజిక వర్గాలకు సమీకరణలు చూసుకుని మరీ టికెట్లు ఇస్తున్న చంద్రబాబు తమ వర్గానికి న్యాయం చేయాలని కోరుతున్నారు. మరో వైపు రెడ్ల పార్టీగా వైసీపీ జిల్లాలో సవాల్ విసురుతున్న నేపథ్యంలో అదను చూసుకుని టీడీపీ రెడ్లు సీటు కోసం చేస్తున్న దిమాండ్ ఆ పార్టీకి రెడ్ సిగ్నల్ చూపిస్తోంది. మరి ఎలా ఈ విషయాన్ని డీల్ చెస్తారో చూడాలి.

విశ్వరూపమహాసభ

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: రాష్ట్రవ్యాప్త మాదిగ రెల్లి కులాలు, వాటి ఉపకులాల ఆద్వర్యంలో అమరావతిలో ఫిబ్రవరి 19తేదీన జరగబోయే మాదిగ విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని మాదిగరిజర్వేషన్ పోరాటసమితీ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. బుదవారం విశాఖలో స్థానిక హొటల్లో మిడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తెలంగాణాలో నడిచినా, ఏపీలో గెలిచినా అది కేవలం మాదిగ, రెల్లి , వాటి ఉపకులాల దయాతోనే అన్న విషయం మరిచిపోయి మాలలకు పెద్దపీటవేస్తున్నాన్నారు. ప్రభుత్వం 2014 జూన్ నెలలో ఏర్పడినప్పటినుంచి డిసెంబరు2014లో జూపూడి ప్రభాకరరావుకి ఎస్సీకార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టినప్పటినుంచి స్వరం మార్చారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 41లక్షల మంది మాలలు వుంటే, 39లక్షలు మాదిగలు, 6లక్షలు మంది రెల్లి కులస్తులున్నారని గుర్తుచేశారు. ఎస్సీ కార్పొరేషన్‌కు నలబైవేలకోట్లు కేటాయించామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ తమ వర్గానికి నాలుగు వందల కోట్లుకూడా దక్కలేదని ఆవేధన వ్యక్తంచేశారు. ఎస్సీకమీషన్ చైర్మన్ కారెంశివాజీ, మంత్రి నక్కా ఆనందబాబు, క్రైస్తవ మైనారిటీశాఖ చైర్మన్ మేన్యవల్ తదితర వ్యక్తులంతా మాల కులస్తులేనని అందువలనే తమకు అన్యాయం జరుగుతోందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణకు, తెలంగాణాలో ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా వర్గీకరణకు అంగీకరించిన చంద్రబాబు కేవలం ఒక్క నవ్యాంధ్రప్రదేశ్‌లో ఎందుకు వ్యతిరేకంగా వున్నారని ప్రశ్నించారు. ఫిబ్రవరి 13వతేదీన అమరావతిలో చంద్రబాబు పెట్టబోయే సభ, గతంలో మమతా బెనర్జీ బీజేపీ వ్యతిరేకకూటమితో పెట్టిన సభకంటే కూడా చాలా పెద్దసభ నిర్వహించి తమ సత్తా చూపిస్తామన్నారు. ఈకర్యాక్రమంలో కాంతారావు, చిన్న, మదుబాబు, సాదూరావు తదితరలు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

రూపకల్పన చేసుకున్నారు. అందుకోసం పెట్టిన ఖర్చు కూడా ఏపీ ఖజానా నుంచి తీసివాడేసిందేకావడం విశేషం. దీని మీద ఇపుడు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పాలన చేయాల్సిన వ్యక్తికి ఇన్ని బంగళాలు ఎందుకు, ఇంత ఖర్చు ఎందుకన్న ప్రశ్న ఇపుడు విపక్షాలు సంధిస్తున్నాయి. ఉమ్మడి రాజధాని నుంచి బయటకు వచ్చేసి దాదాపుగా నాలుగేళ్ల కాలం అవుతోంది. అయినప్పటికీ, లేక్‌వ్యూ అతిథి గృహం ఇప్పటికీ ఏపీ సర్కార్ ఆధీనంలోనే ఉంది. దాని నిర్వహణ ఖర్చుల భారం ఇక్కడ ఖజానా మోస్తోంది. అలాగే, చంద్రబాబు హైదరాబాద్‌లో నిర్మించుకున్న పాత భవంతులు, కొత్త భవంతులకు సెక్యూరిటీ, వాటర్ చార్జీలు ఇలాంటి ఖర్చులు కూడా ఏపీ సర్కార్ భరించాల్సివస్తోంది. ఇక, బాబు నిత్యం ఉండే అమరావతి నివాసం ఖర్చులు ఎటూ తప్పవు. ఢిల్లీలోనూ బాబుకు కేటాయించిన ముఖ్యమంత్రి కార్యాలయానికి ఖర్చులు అదనంగా ఉంటున్నాయి. నిజంగా

నారా భజన

పేద రాష్ట్రం అంటూ గొంతు చించుకునే ముఖ్యమంత్రి ఇలాంటి దుబారా ఖర్చులను తగ్గించుకుని కేవలం అమరావతి నివాసం వరకూ పరిమితమైతే ఖజానాకు ఈ ఖర్చులన్నీ తప్పుతాయి కదా అన్నది విపక్షం మాటగా ఉంది. ఆయన కట్టుకున్న నివాసాలన్నీ అధికార నివాసాలుగా చేసేసి వాటి ఖర్చులను ఖజానాకు రాయడమేంటని కూడా మండిపడుతున్నాయి. ఈ విషయాలన్నీ ఇపుడు సమాచార హక్కు చట్టం కింద వెలుగులోకి వచ్చినవే. వాటిని బయటపెట్టిన వారు కూడా ఎవరో బయటవారు కాదు, ఒకపుడు చంద్రబాబుకు సన్నిహితునిగా ఉంటూ, ఉమ్మడి ఏపీలో చంద్రబాబుకు 1997 నుంచి 2004 మధ్య సలహాదారుగా పనిచేసిన హనుమాన్ చౌదరి. ౦. లోటు బడ్జెట్‌లోవున్న ఏపీని ఆదుకోవాలని కేంద్రాన్ని పలుమార్లు విజ్ఞప్తి చేసిన సీఎం చంద్రబాబు, తన ఇంటి కోసం కోట్లాది రూపాయలను ఎలా ఖర్చు చేస్తున్నారన్నదే ఆయన ప్రశ్న. ఇది ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసినట్టు కాదా? అంటూ ముఖ్యమంత్రిపై ఆయన విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన నివాసాలపై ప్రజల డబ్బు ఎలా ఖర్చు పెడుతున్నారో హనుమాన్ చౌదరి మొత్తంగా వివరించారు.

ఆయన సమాచార హక్కు చట్టం కింద సేకరించిన సమాచారం ప్రకారం కోట్ల రూపాయలను చంద్రబాబు తన సొంత ఇంటికి, క్యాంప్ ఆఫీస్‌కు వ్యయం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అమరావతి కోసం త్యాగాలు చేయాలని, విరాళాలు ఇవ్వాలని చెప్పే చంద్రబాబు నాయుడు ఇలా కోట్ల రూపాయలు తన సొంతానికి దుర్వినియోగం చేయవచ్చా అన్న ప్రశ్న వస్తుంది. మరి, బాబు ఇకనైనా మారితే ఏపీ ఖజనాకు కొంతైనా భారం తగ్గుతుందని అంటున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు విశాఖ పర్యటన. ఏర్పాట్లుపై అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ కాటమనేని భాస్కర్.
-న్యూస్‌లీడర్, విశాఖపట్నం.



న్యాయవాదుల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు రమణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : న్యాయవాదుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలిసారి న్యాయవ్యాదుల సంక్షేమానికి కృషిచేస్తున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని టీడీపీ లీగల్‌సెల్ అధ్యక్షుడు ఎస్‌వి రమణకొనియాడారు. బుదవారం టీడీపీ నగర కార్యాలయంలో టీడీపీ లీగల్‌సెల్ ఆద్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాది మరణిస్తే తన కుటుంబసభ్యులకు ఏపీ బార్‌కౌన్సిల్ సమకూర్చే డెత్ బెనిఫిట్స్ నాలుగు లక్షలు మాత్రమే ఇప్పటివరకూ అందుతున్నాయని ఇప్పటినుంచి టీడీపీ ప్రభుత్వం దానికి సమానంగా ఏపీ ప్రభుత్వం తరుపున మరొ నాలుగు లక్షలు గ్రాంట్ జారీచేసి మొత్తం ఎనిమిది లక్షలు అందిస్తుందని తెలిపారు. ఈమేరకు రాష్ట్రప్రభుత్వం 4/2019 ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. న్యాయవాదులకుహెల్త్ కార్డులు, జూనియర్ న్యాయవాదులకు నెలవారీ బత్యములు తొందరలోనే గ్రాంట్ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, న్యాయశాఖామంత్రి కొల్లు రవీంద్రకు, అడ్వకేట్ జనరల్ దమ్మలపాటి శ్రీనివాస్, రాజ్యసభసభ్యులు కనకమేడల రవీంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ సతీష్‌కుమార్, లొడగల కృష్ణ, కెవిస్వామి,ఎస్సీఎస్టీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఎస్ఎస్ వాసు, కర్రి పార్ధసారధి, వేణు సుబ్రహ్మణ్యం, పి ఉమా శంకర్, విశ్వనాధం, ఎ రాజశేఖర్, కె అప్పలనాయుడు, గవర్నమెంట్ ప్లీడర్లు, జిల్లా లీగల్‌సెల్ కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

కాపుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడివుంది

- కేంద్రం ఇచ్చిన రిజర్వేషన్లలో సగ భాగం కాపులకు కేటాయించడం అభినందనీయం
- మంత్రి గంటా శ్రీనివాసరావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గంటా

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాపులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని కేంద్రం అడ్డు తొలగి పోతే తక్షణమే కాపులను బీసీలలో చేర్చేందుకు టీడీపీ ప్రభుత్వం కట్టుబడి వుందని మానవ వనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ప్రభుత్వ అతిధి గృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్రం ప్రకటించిన అగ్రవర్ణపేదల పదిశాతం రిజర్వేషన్లలో అయిదుశాతం కాపులకు కేటాయించడం అభినందనీయమన్నారు. త్వరలోనే కేబినెట్ సమావేశంలో జీవో పాస్‌చేసి చట్ట బద్ధత తీసుకొస్తామన్నారు. ఈచారిత్రక నిర్ణయం తీసుకుని కాపులకు పెద్దపీట వేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలి పారు. కాపుల సంక్షమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్లు కేటాయించ డం, కాపు విద్యార్ధులకు విదేశీ చదువులకు అర్హులైనవారికి పదిలక్షలు ఆర్ధిక సహాయం అందించడం, నిరుద్యోగయువతకు రూ.3100 కోట్లు కేటాయించడం, కాపులను బీసీలలో చేర్చేందుకు మంజునాద కమీషన్ ఏర్పాటుచేయడం, కాపుసామాజిక వర్గానికి చెందిన చినరాజప్పను ఉప ముఖ్యమంత్రిని చేయడం తదితర అనేక విదాలుగా కాపు సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి చేశారని గుర్తుచేశారు. విశాఖలో కాపు సామాజిక వర్గానికి రీజనల్ కాపు భవన్ ఫిబ్రవరి 10లోగా శంకుస్థాపన చేశామని, భవనానికి అయిదు కోట్లు మంజూరయ్యిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 204 కాపు సామాజిక భవనాలు నిర్మిస్తామని వీటి కోసం రూ.75కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీ అవంతీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉదయలక్ష్మి అధికసంఖ్యలో కాపు సంఘం నేతలు పాల్గొన్నారు.

స్టొరీ టెల్లింగ్‌పై శిక్షణ తరగతులు

అరుకు, న్యూస్‌లీడర్ : గ్రంధాలయ శాఖఆధ్వర్యంలో పాఠశాల విద్యార్ధులకు స్టోరీస్‌టెల్లింగ్ పై 27నుంచి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు గ్రంధాలయ శాఖాధికారి జి మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఉదయం 10 నుంచి 11 గంటల మధ్యపంచతంత్ర, విక్రమార్క కథలు, తెనాలి రామకృష్ణుడు మున్నగు వారి కథలు జీవిత చరిత్రలు తెలియజేస్తామన్నారు. ఇటువంటి కార్యక్రమాలపై తల్లిదండ్రులు పిల్లలను తీర్చిదిద్దుతూ గ్రంధాలయాలకు వెళ్లేలా చేయాలన్నారు. విశ్రాం ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థలు, స్పోర్ట్ పర్సన్స్ స్వచ్ఛందంగా సేవలందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఔత్సాహికులు ముందుగా గ్రంథాలయంలో సంప్రదించాలని కోరారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖపట్నం, సిటీ టాస్క్‌ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం. మహేంద్ర రౌడీషీటర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దక్షిణ పరిధిలోని గాజువాక, దువ్వాడ, స్టీల్‌ప్లాంట్ పరవాడ పోలీస్ స్టేషన్ల పరిధిలో వున్న రౌడీ షీటర్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎటువంటి అసాంఘిక దుశ్చర్యలకు పాల్పడవద్దని, ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కల్గించవద్దని హితవు పలికారు. అంతేకాకుండా ప్రతిఒక్కరిమీద 24గంటల నిఘా ఉంటుందని, మీ ప్రతి దినచర్యను మేము సేకరిస్తామని, ఎటువంటి క్రిమినల్ చర్యలకు, సెటిల్‌మెంట్స్‌లోను పాల్గొనవద్దని హెచ్చరించారు. మంచి ప్రవర్తనతో నలుగురి సాయపడుతూ మంచి వ్యక్తులుగా జీవనం సాగించాలని అభిలషించారు.


సీఎంకు ఆటో డ్రైవర్ల అభినందనలు



ఆటో డ్రైవర్లతో కేక్ కట్ చేయిస్తున్న మజ్జి సోమేష్

మల్కాపుర,న్యూస్‌లీడర్ జీవీఎంసీ 49వ వార్డు మల్కాపురం ఆటో స్టాండ్ వద్ద మంగళవారం ఆటోలకు జీవిత కాలం పన్ను రద్దు సందర్భంగా 49వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మజ్జి సోమేశ్ అధ్వర్యంలో ఆటో డ్రైవర్స్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అభినందనలు తెలుపుతూ కేకు కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మజ్జి సోమేశ మట్లాడుతూ రాష్ట్రనికి వెన్నుముకలాంటి వారు ఆటోడ్రైవర్లని వారి ఆర్ధిక పరిస్థితులు అర్ధం చేసుకొని చంద్రబాబు నాయుడు ఆటోలకు జీవితకాలం పన్ను రద్దు చేశారు అన్నిఅన్నారు ఇప్పుడు వరకు ఏ ముఖ్యమంత్రి చేయలేని కృషి చంద్రబాబు చేశారు తెలియజేశారు ఈ కార్యక్రమం నకు తెలుగుదేశం పార్టీ అర్బన్ జిల్లా కార్యదర్శి కాకి పోలిరెడ్డి ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

పద్మానగర్‌లో సేవామిత్ర సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న నందవరపు సోములు

గోపాలపట్నం, న్యూస్‌లీడర్ : జీవీఎంసీ పరిధి పశ్చిమనియోజక వర్గ పరిధి 66వ వార్డు పద్మానగర్ 30,31 బూత్ పరిధిలోని సేవామిత్రుల కార్యకర్తలసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత, జిల్లాటిడిపీ సాంస్కృతిక ప్రధాన కార్యదర్శి నందవరపు సోములు విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి చేపట్టిన వివిధసంక్షేమ పథకాలగురించి వివరించారు.ఫిబ్రవరి మాసంనుంచి డ్వాక్రా మహిళలకు నెలకు 10వేలు చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందని, అర్హులైన వారందరికి పెన్షన్లు అందింస్తోందని ఇంటింటికీ ప్రచారం చేయాలన్నారు.ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్‌లో అర్హులైన ప్రతిఒక్కరికి ఇల్లు అందేలా సేవా మిత్రులు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా మిత్రులు కంచిపాటి నాగరాజు, కంపర అప్పారావు, సాలపు పైడిరాజు, మొజ్జాడ విమల, కట్టా పెంటయ్య, కంచిపాటి వెంకటరమణ, ఎ దేవుడు, ఎన్ అప్పారావు, బి. పైడిరాజు, కె కాసులమ్మ, ఎం.వెంకట్రావు, కొల్లిపాక వెంకటరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేధాశక్తిని పెంచేందుకే క్విజ్ పోటీలు

- పిల్లల్లో మేధాశక్తి పెంచేందుకు కృషి
- హెచ్‌పీసీఎల్ సీజీఎం రామచంద్రన్



క్విజ్ కార్యక్రమంలో పాల్గొన్న బాలలు (ఇన్‌సెట్‌లో రామచంద్రన్)

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: నేటి బాలలే రేపటిపౌరులని దేశ అభ్యున్నతికి బాలలు కీలకమని బాలల్లో మేధాశక్తి పెంపొందించడమే లక్ష్యంగా క్విజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హెచ్‌పీసిఎల్ సీజీఎం రామచంద్రన్ తెలిపారు. అంతరాష్ట్ర కస్టమ్స్ దినోత్సవం సందర్భంగా వుడా బాలలప్రాంగణంలో బుధవారం కస్టమ్స్,హెచ్‌పీసిఎల్ సంయుక్తంగా బుదవారం క్విజ్‌పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా వివి ద అగ్రదేశాలతో పోటీపడాలంటే విద్యార్ధుల్లో మేధాశక్తి అవసరమన్నారు. చదువుతో పాటు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌పై కూడా విద్యార్ధులు అవగాహన కలిగివుండాలని సూచించారు. గెలుపొందిన విద్యార్ధులకు హెచ్‌పీసిఎల్ నగదు ప్రోత్సాహకాలు అందించడం ఆనందంగా వుందన్నారు. కస్టమ్స్ అధికారులు ఇలాంటి మంచి కార్యక్రమంలో తమను బాగస్వామ్యంచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నగరంలోని యాబైపాఠశాలల నుంచి 494 మందివిద్యార్ధులు పాల్గొన్నారు. ప్రధమ బహుమతి రూ.15000, ద్వితీయ బహుమతి రూ.10000, తృతియబహుమతి రూ.5000, కన్సొలేషన్ బహుమతులుగా అయిదుగురు విద్యార్ధులకు ఒక్కొక్కరికి రూ.2000 చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందించారు. ఈకార్యక్రమంలో కస్టమ్స్ అండ్ జీఎస్టీ విశాఖజోన్‌చీఫ్ కమీషనర్ హరేరాం, ప్రిన్సిపల్ కమీషనర్ డికె శ్రీనివాస్, డిప్యూటీ కమీషనర్ వరుణ్ కౌంటన్య, సూపరెండెండెంట్ రత్నవేలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నగరాల సంఘ నేతలు



మంత్రి గంటాకు వినతి పత్రం అందిస్తున్న సంఘం సభ్యులు

మధురవాడ న్యూస్‌లీడర్: నూతనంగా ఎన్నికయిన సంఘం సభ్యులు రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం అందించారు. నగరాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని అలాగే బీసీ- డి నుంచి బీసీ-ఏకు మార్చాలిని, ప్రత్యేకంగా 100 కోట్లతో ఒక కార్పొ రేషన్ కేటాయిం చాలని వినతిపత్రంలో మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కుల పెద్దలు, రాజకీయ నాయకులు పోతిన వరం పోతిన సుమన్, వెంకటరావు, పోతిన హనుమంతరావు, జగుపిల్లి అప్పలరాజు ,వాండ్రసి అప్పలరాజు ,బాయన శ్రీనివాసరావు ,తమ్మిన శ్రీనివాసరావు ,పిల్లా పాపారావు, తదిత రులు పాల్గొన్నారు

27న జనఘోష రైలుయాత్ర

రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలి మాజీమంత్రి కొణతాల రామకృష్ణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఉత్తరాంధ్రాకు ప్రత్యేక ఆర్ధిక ప్యాకేజీ, రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇచ్చేవరకూ కేంద్రంపై పోరాటం ఆగదని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. బుధవారం ఈకోర్కె నెరవేరాలనే ఉద్దేశ్యంతో నగరంలోని సంపత్ వినాయక దేవాలయంలో కొబ్బరికాయలు కొట్టి దేవునికి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రా చర్చావేదిక మరోసారి 27న ఢిల్లీకి జనఘోష రైలుయాత్ర చేపట్టనుందన్నారు. కేంద్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న తరుణంలో ప్రజాఘోషను ఢిల్లీ పెద్దలకు తెలియజేయాలనే సంకల్పంతో వివిధ పక్షాల నాయకులు ఈ జనఘోష రైలు యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ఆంధ్రుల జనఘోషను వినిపించి, రాష్ట్ర హక్కులు సాంధించడమే ఈ యాత్ర ఉద్దేశమన్నారు. ఈ నిరసనలో పాల్గొనే ప్రతిఒక్కరు నల్లదుస్తులు ధరించి కేంద్రమంత్రులను, పార్లమెంట్‌లోని వివిధ రాజకీయ పార్టీల ఫ్లోర్‌లీడర్లను, రాష్ట్ర ఎంపీలకు వినతిపత్రాలు అందచేస్తామన్నారు. పలు ఆందోళన కార్యక్రమాలద్వారా ఉత్తరాంధ్రా, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతానికి న్యాయం చేయాలని కోరతామన్నారు. గతేడాది కూడా ఇదేవిధంగా రైలు యాత్ర చేపట్టి వివిధ ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఆతరహాలోనే విశాఖనుంచి 27న బయలుదేరి ఇంకా పెద్దఎత్తున ఆంధ్రరాష్ట్ర ప్రజల జనఘోష వినిపించడానికే ఈ రైలు యాత్ర తలపెట్టారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు విశాఖలో కొణతాలను కలవ నున్నారని, ఈయాత్రలో కళాబృందాల ద్వారా తీసుకెళ్లి బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోడీ రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని దేశవ్యాప్తంగా ప్రజలకు తెలియజేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా చేపడుతున్న జనఘోష రైతు యాత్రకు రాజకీయాలకు అతీతంగా విద్యార్ధి, యువజన మహిళా, కార్మిక సంఘాలు, పౌర హక్కులు సంఘాలు, రాజకీయపార్టీలు మద్దతు తెలియజేయాలని కోరారు.

నయనానందం అష్టదళ పద్మారాధన సేవ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి మంగళవారం అష్టదళపద్మారాధన, 108సువర్ణ పుష్పార్చన సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుంచి 8 గంటలవద్ద నిర్వహించారు. ఈ పూజలో 16మంది దాతలు పాల్గొని తరించారు. ఈ పూజలో పాల్గొనే భక్తులు రూ.1116లు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆలయ ఈవో ఎస్‌జె మాధవి తెలిపారు. మరిన్ని వివరాలకు 0891-2566514, 2711725 నెంబర్లను సంప్రదించాలన్నారు.

స్వచ్ఛ భారత్ అంబాసిడర్లుగా యువత మారాలి

ఐటి చీఫ్ కమిషనర్ బిజి రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డి

విశాఖపట్నం, న్యూస్ లీడర్, స్వచ్ఛ భారత్ కలను సాకారం చేయడానికి యువత, విద్యార్ధులు అంబాసిడర్లు కావాలని ఐటి శాఖ చీఫ్ కమిషనర్ బిజి రెడ్డి పిలుపు ఇచ్చారు. నగరంలో బుధవారం రీజనల్ అవుట్‌రీచ్ బ్యూరో, కేంద్ర సమాచార, ప్రసార శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ మిషన్‌పై నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ భారత్ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. స్వచ్ఛభారత్ సెస్ ద్వారా ఇరవై వేల కోట్ల రూపాయలను దేశవ్యాప్తంగా వసూలు చేయడం జరిగిందని, ఇందులో పదహారు వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఇంతవరకూ వెచ్చించిందని చెప్పారు. దేశాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు స్వచ్ఛ భారత్ చాలా ఉపయోగపడుతుందని ఆయన అంటూ యువత ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రీజనల్ అవుట్ రీచ్ బ్యూరో సహాయ సంచాలకులు శ్రీనివాస మహేష్ మాట్లాడుతూ, పారిశుద్ధ్య లోపం వల్ల ప్రజలు రోగాలబారిన పడి, పనిదినాలు దేశంలో దారుణంగా తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రధాని మోడీ స్వచ్ఛభారత్ నినాదం ద్వారా విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలికారని చెప్పారు. గౌరవ అతిథిగా హాజరైన ఆర్‌పీఎఫ్ వాల్తేరు డివిజన్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ జితేంద్ర శ్రీవాత్సవ్ మాట్లాడుతూ, దేశంలో ఏటా పారిశుద్ధ్య పరిరక్షణకు ప్రభుత్వం అరవై వేల కోట్ల రూపాయలను కేటాయిస్తోందని చెప్పారు. పారిశుద్ధ్యం లోపం వల్ల జాతీయ స్థూల ఉత్పత్తితో అదనంగా 6.4 నిధులను వెచ్చించాల్సివస్తోందని, మెరుగైన పారిశుద్ధ్యం ఉంటే తలసరి ఆదాయం ఆరు వేల రూపాయలకు పెరిగి జీడీపీ కూడా బాగా పెరుగుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా 8 కోట్లకు పైగా సామూహిక, వ్యక్తిగత మరుగుదొడ్లను స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా నిర్మించారని స్వచ్ఛభారత్ కమిటి కన్వీనర్, మాజీ వీసీ వి బాలమోహనదాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ అంబాసిడర్లు పిఎల్‌కె మూర్తి, సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ సైజీ, డాక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు నగరంలో స్వచ్ఛభారత్ ర్యాలీని నిర్వహించారు. దీనిని జెండా ఊపి బిజి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై నిర్వహించి వ్యాసరచన, పోస్టర్ పెయింటింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు.

యువకునికి డాక్టర్ ఆర్ధిక సాయం



మల్కపురం,న్యూస్‌లీడర్ జీవీఎంసీ 49వ వార్డు పరిధి చింతలోవ గ్రామానికి చెందిన శ్రీరామ్ అనే యువకుడు గత కొద్దినెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.వైద్య ఖర్చుల భారంతో ఆర్ధిక పరిస్థితి క్షీణించిన నేపథ్యంలో స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పీవీ సురేష్ బాధితుడిని మంగళవారం ఉదయం పరామర్శించి ఆ కుటుంబానికి నెల రోజులకు సరిపడే ఇంటి సరుకులతో పాటు కొంత ఆర్ధిక సహాయాన్ని అందజేశారు.అంతేకాకుండా మెరుగైన వైద్యం అందేలా సహకరిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు స్థానిక యువత పాల్గొన్నారు



10వ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ

గోపాలపట్నం, న్యూస్‌లీడర్ : 66 వ వార్డు ఎల్లపు వాణి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి స్టడీ మెటీరియల్ నగర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి దాడి వెంకట రమేష్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రిగారైన స్వర్గీయ దాడి తాతారావు పేరుమీద ట్రస్ట్ స్థాపించి పేద విద్యార్థులకు బడుగు బలహీన వర్గాలకు కావలసిన సదుపాయాలను అందజేస్తున్నామని తెలిపారు ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు కవిత రాము దాడి సురేష్ పాఠశాల సిబ్బంది విద్యార్థి పాల్గొన్నారు.

ఘనంగా కాకి అప్పన్న పరస



పరస పాల్గొన్న ఎమ్మెల్యే పి గణబాబు

మల్కాపురం, న్యూస్‌లీడర్ జీవీఎంసి 49వ వార్డు మల్కాపురం మరిడిమాంబ అలయం వద్ద కాకి అప్పన్న పరస మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే పి గణబాబు మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఆలయం వద్ద ఉదయం నుండి అధికసంఖ్యలో భక్తులు మరిడిమాంబ దర్శించుకొన్ని ప్రత్యేక పూజలు నిర్వంహిచారు సాయంత్రం అలయం వద్ద సాముగరిడి సేవగరిడి పలు సంస్కృతిక కార్యక్రమములు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మజ్జి సోమేష్ కాకి పొలిరెడ్డి చింతలపూడి సత్యనారయణ సర్వసిద్ధి శ్రీలక్ష్మి ఆలయం కమిటీ సభ్యలు కురుకు సత్తిరాజు కురుకు పైడిబాబు దుర్గ కాకి రమణరెడ్డి పాల్గొన్నారు

రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు: ఐటీడీఏ

పార్వతీపురం, న్యూస్‌లీడర్ ఏజెన్సీ మారుమూల గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మించడానికి నిధులు మంజూరైనట్లు ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీశ అన్నారు. బుధవారం న్యూస్ లీడర్ తో మాట్లాడుతూ 175 రహదారులకు యంత్రాలతో కొండ శిఖర గిరిజన ప్రాంతాలలో పనులు చేపట్టేందుకు 15 కోట్లు మంజూరు అయినట్లు ఆయన చెప్పారు. ఈ పనులు పూర్తి అయిన వెంటనే మిగిలిన పనులు ఉపాధి హామీ పథకం నిధులతో పూర్తి చేస్తారని చెప్పారు. పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో మొత్తం 417 రహదారుల పనులు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికే సుమారు 60 శాతం రహదారులు పూర్తయ్యాయని చెప్పారు. పార్వపురం ఐటీడీఏ పరిధిలో ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఫైలేరియా వ్యాధి ఉన్న 58 ఏళ్ల లోపు వారికి పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు పుష్య మాసం బహుళ పక్షం

చవితి రా.8-55 వరకు
పుబ్బ సా.6-19 వరకు
వర్జ్యం రా.12-59 నుండి 2-27 వరకు
దు.ము.ప 10-09 నుండి 10-59 వరకు
పు.దు.ము. మ 2-33 నుండి 3-31 వరకు
రా.కా.మ. 1-21 నుండి 2-58 వరకు


విశాఖపట్నం

గురువారం 24-1-2019

కుటిల కుల రాజకీయం

'ఆర్థికంగా వెనకబడిన పేదలకు కేంద్రం కల్పించిన 10 శాతం రిజర్వేషన్ కోటాలో సగం కాపులకు ఇస్తాడట... మిగతా సగంలో మిగతా కులాలకు ముష్టి వేస్తాడట చంద్రబాబు... వావ్... ఏం ఈ చాతుర్యం..? జగన్ క్యాంపు నుంచి ఇప్పటికీ ఒక్కమాట లేదు... . ఏం స్పందించాలో అర్థం కావడం లేదు. ఎస్, చంద్రబాబు నా ఉద్దేశమూ అదే... ఒక్క దెబ్బకు అనేక పిట్టలు. కాపులకురిజర్వేషన్లు ఇవ్వాలని మంజునాథ కమిషన్ నివేదిక చెప్పిందంటూ హడావుడిగా ప్రకటించేసి, ఆయన సంతకం లేని సదరు నివేదికను అర్జెంటుగా ఆమోదించేసి, అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపించాం, కానీ నా మీద కోపంతో మోడీఒప్పుకోవడం లేదు అని చెప్పాడు తెలుగు జనానికి ఇన్ని రోజులూ... అసలు అలాంటి ప్రతిపాదన మాకేమీ రాలేదు అని కేంద్రం చెబుతున్నా సరే, మళ్లీ కిక్కుమనడు.. (ముస్లిం రిజర్వేషన్లపై కేసీయార్ మౌనం వహించినట్టుగానే.) ఇప్పుడు కేంద్రం ఈబీసీ రిజర్వేషన్లు అనగానే మళ్లీ ఓ కొత్త అస్త్రానికి పదును పెట్టి సంధించాడు...కాపులకు సగం ఇచ్చేస్తామని మంత్రిమండలిలో తీర్మానం చేయించేశాడు అర్జెంటుగా... ఎన్నికలొస్తున్నాయి కదా మరి... మోడీ నిర్ణయాన్ని కూడా తనకు అనుకూలంగా మార్చుకునే సూపర్ ఎత్తుగడ.. నిజానికి అవి ఆచరణలో అగ్రవర్ణాల రిజర్వేషన్లే అయినా... సూత్రరీత్యా అన్ని కులాలకు సంబంధించిన పేదల రిజర్వేషన్లు.. అంటే, కులంతో సంబంధం లేని రిజర్వేషన్లు... సరే, సగం కాపులకు ఇచ్చేస్తాడు, ఎందుకూ అంటే, కాపు, దాని సంబంధ కులాల వోట్లు ఎక్కువ కాబట్టి... ఈసారి కాపులు ఎన్నికల్లో మోసం చేసినందుకు శిక్ష అంటూ టీడీపీకి వాతలు పెట్టకుండా ఉండటానికి..! పోనీ, కేంద్రం ఈ రాష్ట్ర నిర్ణయాన్ని సహజంగానే ఆమోదించదు అనుకుందాం. మరి బాబుకు కావల్సింది. కావాలని కోరుకుంటున్నదీ అదే కదా... చూశారా, చూశారా, మోడీ నా మీద కోపంతో కాపులకు ద్రోహం చేస్తున్నాడు అంటూ మొసలి కన్నీటిని కుండల కొద్దీ కార్చేయవచ్చు. ఒకవేళ జగన్ ఏమైనా స్పందిస్తే, చూశారా, జగన్‌కు కాపుల మీద ఉన్న ప్రేమ ఇంతే అని రచ్చ రచ్చ చేయవచ్చు. కారణాలు ఏవైనా సరే, పవన్ ఎలాగూ దీనిపై మాట్లాడడు. కాంగ్రెస్, బీజేపీకి నోళ్లు పెగలవు... ఎవరు తన నిర్ణయాన్ని వ్యతిరేకించినా సరే, వాళ్లను కాపు వ్యతిరేకులుగా ముద్ర వేస్తాడుకదా... ఇంకేముంది..? అందరూ సైలెంటుగా ఉన్నది అందుకేనా..? కేంద్రం నిర్దేశించిన 10 శాతం రిజర్వేషన్లలో ఏ ప్రాతిపదికన సగాన్ని కాపులకు మాత్రమే కేటాయిస్తాడు చంద్రబాబు..? ఈ ప్రశ్న మీడియాలో రాదు. ఎవరూ చర్చించారు. వెలమ, వైశ్య, రాజు, కమ్మ, రెడ్డి తదితరులందరూ చంద్రబాబుకు అక్కర్లేదా..? లేక వాళ్లకు పెద్దగా రిజర్వేషన్లు అవసరం లేదులే అనే భావనా..? లేక కమ్మ వోట్లు అన్నీ కులం పేరిట తనకే వస్తాయనీ.. రెడ్డీలు ఎలాగూ తనకు వేయరనీ, మిగతా కులాలు వేసినా వేయకపోయినా ఫరక్ పడదు అని భావి స్తున్నాడా..? ఏపీలో ముస్లిం, క్రిస్టియన్ ఇతరత్రా మైనారిటీలకు కూడా ఇది ద్రోహం చేయడమే అనే విశ్లేషణో, అభిప్రాయమో, విమ ర్శ ఆయా వర్గాల నుంచి కూడా వ్యక్తం కాకపోవడం మరో విశేషం. అవునూ... మోడీ దగ్గినా, తుమ్మినా ఏపీ ప్రజలపై కుట్ర. కక్ష, ద్రోహం, దగా, మోసం అని రచ్చ చేసే చంద్రబాబు ఈ 10 శాతం ఈబీసీ రిజర్వేషన్లపై ఎందుకు కిమ్మనడం లేదే ఇప్పుడు అర్థమైంది కదా...

ఈవీఎంల ట్యాంపరింగ్ సాధ్యమేనా...!?



షాకింగ్ లాంటి సంచలనం ఒకటి ప్రెస్ మీట్ రూపంలో ప్రపంచానికి బట్టబయలైంది. అయితే.. ఇందులో నిజం ఎంతన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించటం తెలిసిందే. అయితే.. ఈ గెలుపు వెనుక ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందంటూ సయ్యద్ సుజా అనే సైబర్ నిపుణుడు వెల్లడించటం ఇప్పుడు షాకింగ్ గా మారింది. రెండు రోజుల క్రితం తనపై దాడి జరిగిందన్న ఆయన.. మీడియా సమావేశానికి రాకుండా స్కైప్ కాల్ తో తాను చెప్పాలనుకున్నది చెప్పారు. తొలుత ప్రెస్ మీట్ ఉంటుందని.. ఈవీఎంలను ఎలా ట్యాంపరింగ్ చేయొచ్చన్న విషయాన్ని వెల్లడిస్తారని ఆయన పేర్కొన్నప్పటికీ.. వీడియో కాల్ తో సరిపెట్టారు. ఈవీఎంలను ఎలా ట్యాంపరింగ్ చేయొచ్చన్న విషయాన్ని ఆయన చేతల్లో చేసి చూపించలేదు. లండన్ లో జరిగిన ఈ ప్రెస్ మీట్ దేశ వ్యాప్తంగా సంచలనంగా మారటమే కాదు.. హాట్ టాపిక్ అయ్యింది. 2014లో జరిగిన ఎన్నికల సందర్భంగా వినియోగించిన ఈవీఎంలు తక్కువ పౌనఃపున్యం ఉన్న సిగ్నల్స్ ను విడుదల చేసేదని.. దాని ద్వారా హ్యాక్ చేసినట్లుగా ఆయన ఆరోపించారు. ఈవీఎంలు విడుదల చేసే లో ఫ్రీక్వెన్సీ మిలటరీ గ్రేడ్ సిగ్నల్స్ ను అనిల్ అంబానీ సంస్థ రిలయెన్స్ కమ్యూనికేషన్స్ అందజేసినట్లు చెప్పారు. అయితే.. ఈ మాస్టర్ ప్లాన్ స్కెచ్ మొత్తానికి హైదరా బాద్ లోని ఈసీఐఎల్ వేదిక అయినట్లుగా చెప్పారు. ఈవీఎంలను సులువుగా హ్యాకింగ్ చేయటానికి వీలుగా ఈసీఐఎల్ లో ప్లాన్ చేశారని.. ఇందులో బీజేపీ లాభం పొందినట్లుగా చెప్పారు. ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రతిపక్షాలు.. బ్యాలెట్ విధానంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్ని నిర్వహించాలంటూ డిమాండ్ చేస్తున్న వేళ.. సయ్యద్ సుజా వ్యాఖ్యలు తీవ్ర కలకలాన్ని రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో 2014 సార్వత్రిక ఎన్నికల తర్వాత నిర్వహించిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పైనా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చన్న విషయం బీజేపీకి బాగా తెలుసని.. దీన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించటం కారణంగా 2014 ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో విజయం సాధించిందని..ఈవీఎంల ట్యాంపరింగ్ కారణంగా కాంగ్రెస్ 200 సీట్లను కోల్పోయినట్లుగా పేర్కొన్నారు. నాటి ఎన్నికల సమయంలో ఈసీగా వ్యవహరించిన సంపత్ కు ఈవీఎంల ట్యాంపరింగ్ గురించి తెలుసని.. హ్యాకింగ్ ను నడిపించిన రిలయెన్స్ కమ్యూనికేషన్స్ కు దేశ వ్యాప్తంగా తొమ్మిది కేంద్రాలు ఉన్నాయని.. అందులో పని చేసే ఉద్యోగులకు విషయం తెలుసంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. 2014 సార్వత్రిక ఎన్నికల్లో చేసినట్లుగా 2015లో జరిగిన ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈవీఎంలను హ్యాక్ చేసే ప్రయత్నం చేశారని.. కానీ తాము అడ్డుకోవటంతో ఆమ్ ఆద్మీ పార్టీ సంచలన విజయాన్ని సాధించినట్లుగా పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతో పాటు.. ఉత్తరప్రదేశ్.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసి విజయం సాధించినట్లుగా చెప్పారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే విషయం బీజేపీ నేత గోపీనాథ్ ముండేకి తెలుసని.. ఆయన్ను కేంద్ర కేబినెట్ లోకి తీసుకొన్న 15 రోజులకే హత్య చేసినట్లుగా ఆరోపించారు. ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్.. రాజస్థాన్.. ఛత్తీస్ గఢ్ లలో జరిగి ఎన్నికల్లోనూ ఈవీఎంలను హ్యాక్ చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తే.. తాము అడ్డుకున్నామన్నారు. కర్ణాటకకు చెందిన ఉద్యమ నేత కమ్ జర్నలిస్ట్ గౌరీ లంకేశ్ హత్య వెనుక కూడా ఇదే విషయం ఉందన్నారు. ఈవీఎంలను హ్యాక్ చేసేందుకు అవకాశం ఉన్న వైనాన్ని బయటపెట్టేందుకు ఆధారాల కోసం ప్రయత్నిస్తున్నారని.. అందుకే ఆమెను హత్య చేసినట్లుగా పేర్కొన్నారు. ఇలా సంచలనాల మీద సంచలనాల్ని పేర్కొంటూ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. మరి.. దీనిపై ఈసీఐఎల్ ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి. ఇదిలా ఉండగా, అసలే మోడీ మీద రాజకీయ కక్ష కట్టి మంచి ఊపు మీద ఉన్న విపక్షాలకు ఈ ఆరోపణలు అనుకోని అస్త్రాన్ని అందించినట్లైంది. ఈవీఎంల పనితీరు పట్ల ఇప్పటికే విపక్షాలు తమ సందేహాలను వ్యక్తం చేస్తున్న సంగతి విధితమే.

నిన్న కాక మొన్న తెలంగాణాలో జరిగిన ఎన్నికలలో టీఆర్ఎస్ ఈవీఎంల ట్యాంపరింగ్ చేసి గెలిచిందని కాం గ్రెస్ ఆరోపణలు చేసిన సంగతి విధితమే. మరి, ఇదే తీరున రేపటి ఎన్నికలలోనూ ట్యాంపరింగ్ చేస్తారని కూడా గగ్గోలు పెడుతున్నారు.

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు లాంటి వారైతే ప్రపంచంలో కేవలం ఇరవై దేశాలు మాత్రమే ఈవీఎంలను ఉపయోగిస్తున్నారని అంటున్నారు. మళ్లీ మనం పాత విధానానికి వెళ్లాలని, బ్యాలెట్ విధానమే భేష్ అని కూడా చెబుతున్నారు. ఇపుడు ఈవీఎంలపై రచ్చ జరుగుతూండడంతో కేంద్ర ప్రభుత్వం ఇరకాటంలో పడినట్లవుతోంది.

“ వీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రతి పక్షాలు.. బ్యాలెట్ విధానంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్ని నిర్వహించాలంటూ డిమాండ్ చేస్తున్న వేళ.. సయ్యద్ సుజా వ్యాఖ్యలు తీవ్ర కలకలాన్ని రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో 2014 సార్వత్రిక ఎన్నికల తర్వాత నిర్వహించిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పైనా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చన్న విషయం బీజేపీకి బాగా తెలుసని.. దీన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించటం కారణంగా 2014 ఎన్నికల్లో బీజేపీ భారీ మెజా ర్టీతో విజయం సాధించిందని.. ఈవీఎంల ట్యాంప రింగ్ కారణంగా కాంగ్రెస్ 200 సీట్లను కోల్పోయినట్లుగా పేర్కొన్నారు. నాటి ఎన్నికల సమయంలో ఈసీగా వ్యవహరించిన సంపత్ కు ఈవీఎంల ట్యాంపరింగ్ గురించి తెలుసని.. హ్యాకింగ్‌ను నడిపించిన రిలయెన్స్ కమ్యూనికేషన్స్‌కు దేశ వ్యాప్తంగా తొమ్మిది కేంద్రాలు ఉన్నాయని.. అందులో పని చేసే ఉద్యోగులకు విషయం తెలుసంటూ సంచలన వ్యాఖ్యలు చేశా రు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. 2014 సార్వ త్రిక ఎన్నికల్లో చేసినట్లుగా 2015లో జరిగిన ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈవీఎంలను హ్యాక్ చేసే ప్రయత్నం చేశారని.. కానీ తాము అడ్డు కోవటంతో ఆమ్ ఆద్మీ పార్టీ సంచలన విజయాన్ని సాధించినట్లుగా పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతో పాటు.. ఉత్తరప్రదేశ్.. గుజరాత్ అసెంబ్లీ ఎన్ని కల్లోనూ ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసి విజయం సాధించినట్లుగా చెప్పారు. ఈవీఎంలను ట్యాంప రింగ్ చేసే విషయం బీజేపీ నేత గోపీనాథ్ ముం డేకి తెలుసని.. ఆయన్ను కేంద్ర కేబినెట్ లోకి తీసుకొన్న 15 రోజులకే హత్య చేసినట్లుగా ఆరో పించారు.ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్.. రాజ స్థాన్.. ఛత్తీస్ గఢ్ లలో జరిగి ఎన్నికల్లోనూ ఈవీ ఎంలను హ్యాక్ చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తే.. తాము అడ్డుకున్నామన్నారు. కర్ణాటకకు చెందిన ఉద్యమ నేత కమ్ జర్నలిస్ట్ గౌరీ లంకేశ్ హత్య వెనుక కూడా ఇదే విషయం ఉందన్నారు. ”

పుష్పించడం

ప్రతి మగవాడూ మరి ప్రతి స్త్రీ- ఏదో ఒక సమ యానికి లేదా ఏదో ఒక జన్మలో పుష్పిస్తారు. దాన్నే 'ృతీ ఋజుశ' అంటారు. మనిషి తర్కాన్ని అధిగమిస్తే తప్ప పుష్పించలేడు. ఆధ్యాత్మికత అనేది ఒక సహస్ర దళ పుష్పం. అది హేతు వాదానికి, తర్కానికి అందేది కాదు. అది సహజత్వం. అది వికసించిన స్థితి ఒక సీతాకోక చిలుకకు తెలుసు ఆ పుష్పించిన స్థితి. ఒక తేనెటీగకు తెలుసు. మకరందం ఎక్కడుంటుందో! ఒక రామ చిలు కకు తెలిసి ఏ పండు మిగలపండి మృదుమధురంగా ఉంటుందో!ఒకామె భర్త మరణించిన వేదనలో ఇదిస్తోంది. అక్కడకు ఒక వ్యక్తి వచ్చాడు. ఆయన వారి పక్కింటాయన.

చూడమ్మా! ఆత్మశాశ్వతం. కానీ శరీరం శాశ్వతం కాదు. నీ భర్త శరీరం మరణించింది- కానీ ఆత్మ మరణించలేదు- అది మళ్ళీ జన్మ తీసుకుంటుంది. దుఃఖించకు అన్నాడు పెద్ద వేదాంతిలా. రెం డేళ్ళ తర్వాత అతని భార్య మరణించింది. అపుడు పక్కింటి మహిళ (గతంలో భర్తను కోల్పోయిన స్త్రీ) వచ్చి ఏడవకండి అంకుల్! మీరు గుర్తుచేసుకోండి. రెండేళ్ళ క్రింద మావారు మరణించినపుడు మీరేం చెప్పారో! మీ భార్య శరీరం మరణించింది. అయితే ఆమె ఆత్మ మరణించలేదు. మళ్ళీ జన్మ తీసుకుంటుంది కదా అంది.

ఆ అంకుల్ ఇలా అన్నాడు- తనదాకా వస్తే ధర్మా లు మారిపోతాయి అవి ఎదుటి మనిషికి చెప్పేటందుకే నీతులు ఉన్నాయంటారు ఆచార్య ఆత్రేయ. ఇలా ఎన్నోఎన్నో అనుభవాలు. తర్వాత, కొన్ని జన్మల అన్వేషణ తర్వాత మనిషి పుష్పించడం ప్రారంభిస్తాడు. ప్రకృతిని సునిశితంగా గమనిస్తాడు. ఒక పువ్వును, దాని సున్నితత్వాన్ని, ఒక పిట్టను, దాని కూతను, దాని రంగును, అది ఎగరడాన్ని, నీటి అలను, ఆకుల కదలి కను, గువ్వల గుసగుసలను, పాప చిరునవ్వునూ, తాత బోసి నోటిని ఇలా సృష్టిలోని ప్రతి అందాన్ని, మాధు ర్యాన్ని మమతను, ప్రేమను, స్నేహాన్ని అన్నింటిలో ఆనందిస్తాడు ఆస్వాదిస్తాడు.

అలా ఉండడానికి ప్రయత్నిస్తాడు. క్రమక్రమంగా తానే అదైపోతాడు. అతనికి డబ్బు అధికారం, పదవి, భోగం ఏవీ ఎక్కువ కావు. ఏదీ తక్కువ కాదు. తానే అదైన స్థితి. అదే తానైన స్థితి. అదే పుష్పించడం అంటే!

దీనికి స్త్రీపురుష భేదం లేదు. స్పందించే హృదయం కావాలి- అలా వుండడానికి! నిజమే కళాకా రులు వీరే! రవివర్మ పెయింటింగ్స్‌లో జీవకళ ఉట్టిప డుతుంది అంటే అతడి హృదయం పుష్పించి ఉందన్న మాట. త్యాగరాజు గొంతులోంచి “దొరుకునా ఇటువం టి సేవ”- “పిబరే రామరసం”- నిధి చాలా సుఖమా! రామా నీ సన్నిధి చాలా సుఖమా! అని వెలువడిందంటే అది పుష్పించిన గొంతు! గుండెలోతుల్లోంచి వచ్చిన ఆర్తత! ఆ ద్వితీయ ప్రసిద్ధిగాంచిన మహనీయులు వారి జీవితాలల్లో పుష్పించిన స్థితిని పొందినందువల్లనే అది సాధ్యమయింది. అది ప్రతిభ కాదు, ప్రావీణ్యంకాదు, పాండిత్యం కాదు. అది సహజత్వాన్ని సంతరించుకున్న స్థితి- ఆత్మానంద స్థితి.

దిన ఫలాలు

గురువారం -24-1-2019

మేషం: చేపట్టిన పనిలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. మిత్రులతో ఏర్పడిన విభేదాలు సమసిపోతాయి. సన్నిహితుల నుంచి సాయం అందుతుంది.

వృషభం: కొత్త వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి. దూర ప్రాంతాల నుంచి ఆసక్తికరమైన సమాచారం అందుతుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు. సమస్యలను అధిగమిస్తారు.

మిథునం: ప్రారంభించిన పనులు నిదానంగా సాగుతాయి. ఇంటి నిర్మాణ ఆలోచనలు అంతగా అనుకూలించవు. బంధువుల నుంచి కీలక సమాచారం అందుతుంది.

కర్కాటకం: కొత్త విషయాలను తెలుసుకుంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చేపట్టిన పనులు సాఫీగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

సింహ: ప్రారంభించిన పనుల్లో జాప్యం జరిగినా పూర్తిచేస్తారు. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి. పదోన్నతులు పొందుతారు.

కన్య: నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఇంటి నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి. సంఘంలో పలుకుబడి పెరుగుతుంది. లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

తుల: నూతన ఉద్యోగ ప్రాప్తి ఉంది. సంఘంలో గౌరవం పెరుగుతుంది. విలువైన వస్తువులు కానుకగా పొందుతారు. కొత్త వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి.

వృశ్చికం: ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. రుణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు. చేపట్టిన పను లలో ఆటంకాలను అధిగమిస్తారు. శ్రమ అధికంగా ఉంటుంది.

ధనుస్సు: శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. చేపట్టిన పనులు సాఫీగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. పాత బాకీలు వసూలవుతాయి.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. విద్య, ఉద్యోగవకాశాలు లభిస్తాయి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం అందుతుంది.ఆనందంగా గడుపుతారు.

కుంభం: సన్నిహితులతో సంతోషంగా గడుపుతారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. ఇంటి నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి. ఆహ్వానాలు అందుకుంటారు.

మీనం: ప్రారంభించిన పనులలో చికాకులు ఎదురవుతాయి. జీవిత భాగస్వామి సలహాతో కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తిచేస్తారు. షేర్ల విక్రయాల్లో లాభాలు గడిస్తారు.

స్టంట్లతో కొత్త చరిత్ర



ఇండియన్ ఆర్మీలో మహిళా జవాన్లు సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. గతంలో ఎన్నడూ ఎరుగని సవాళ్లను ఎదుర్కొంటూ తమదైన ముద్ర వేస్తున్నారు. ఆ దిశగా సైన్యాధి కారులు కూడా అవకాశాలు కల్పిస్తు న్నారు. దీంతో మహిళా జవాన్ల ధైర్య సాహసాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.

ఇటీవల నిర్వహించిన ఆర్మీ డే పరేడ్‌లో సైనిక దళాధిపతిగా భావన కస్తూరి అనే మహిళా జవాన్ తొలిసారిగా నాయకత్వం వహించి చరిత్ర సృష్టించింది. 26న జరగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆర్మీ నుంచి మరో మహిళా జవాన్ కొత్త రికార్డు సృష్టించనున్నారు. కెప్టెన్ శిఖ సురభి అనే మహిళా అధికారి.. బైక్‌లతో చేసే పిర మిడ్ (డేర్ డెవిల్స్ మోటర్‌సైకిల్ డిస్‌ప్లే)కు నాయ కత్వం వహించనున్నారు. యేటా నిర్వహించే ఈ మోటార్ సైకిల్ డిస్‌ప్లేలో అందరూ పురుషులే పాల్గొంటారు. అయితే, ఈసారి సురభి ఆ టీంలో పాల్గొనడంతో పాటు.. నాయకత్వం వహించి చరిత్ర సృష్టించను న్నారు. గతంలో ఒక బైక్‌పై 61 మంది పిరమిడ్ డిస్‌ప్లే చేశారు. దీంతోపాటు 361 మంది జవాన్లు 13 బైక్‌లను నడిపి ఔరా అనిపించారు. అయితే ఈ సంవత్సరం నిర్వహించే డేర్‌డెవిల్స్ మోటార్ సైకిల్ డిస్‌ప్లేలో 9 మోటార్‌సైకిళ్లను నడిపే 33 మంది జవాన్ల బృందానికి సురభి నాయకత్వం వహిస్తారు.

చరిత్రలో ఈరోజు -24



1924 : స్వాతంత్ర్య సమరయోధుడు, నిజాం విమోచన పోరాటయోధుడు కాటం లక్ష్మీనారాయణ జననం.

1950 : జనగణమన గీతాన్ని జాతీయ గీతం గా భారత ప్రభుత్వం స్వీకరించింది.

1950 : రాజ్యాంగ పరిషత్తు చివరి సమావేశం జరిగింది.

1966 : సుప్రసిద్ధ అణు శాస్త్రవేత్త హోమీ జహంగీర్ భాభా మరణం.

1980 : పాత తరానికి చెందిన నటుడు. హాస్యం, క్రౌర్యం, శోకం లాంటి అన్ని పాత్రలలో రాణించిన ముదిగొండ లింగమూర్తి మరణం.

1981 : తొలితరం నటీమణులలో ప్రసిద్ధులైన చిత్తజల్లు కాంచనమాల మరణం.

2005 : తెలుగుదేశం పార్టీ నాయకుడు పరిటాల రవి మరణం.


2011 : ప్రముఖ సంగీతకారుడు, భారత రత్న గ్రహీత భీమ్‌సేన్ జోషి మరణం.

హోమీ జహంగీర్ భాభా, (30 అక్టోబర్ 1909 – 24 జనవరి 1966) ఒక భారతీయ అణు భౌతికశాస్త్రవేత్త, అతను భారత అణుశక్తి కార్యక్రమం అభివృద్ధిలో ముఖ్యపాత్ర వహించారు మరియు భారతదేశం యొక్క అణు కార్యక్రమం యొక్క పితా మహుడిగా భావించబడతారు. భాభా ఒక ప్రముఖ కుటుంబంలో జన్మించారు, తద్వారా ఆయన దిన్షా మానెక్‌జీ పెటిట్, మహమ్మద్ ఆలీ జిన్నా, హోమీ భాభా మరియు డోరబ్ టాటాతో సంబంధం కలిగి ఉన్నారు.

ఆయన ఆరంభ విద్యను బొంబాయి పాఠశాలలో మరియు రాయల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సు వద్ద పొందిన తరువాత, అతను మెకానికల్ ఇంజనీరింగ్ అభ్యసించటానికి కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం యొక్క కైస్ కళాశాలకు హాజరైనారు. మెకానికల్ ఇంజనీరింగ్ పొందిన తరువాత, మ్యాథమెటిక్స్ ట్రిపోస్‌ను పూర్తి చేయడానికి పాల్ డిరాక్ వద్ద అభ్యసించారు. ఈ మధ్యలో, అతను కావెండిష్ లేబరేటరీలో. ఫౌలర్ వద్ద సిద్ధాంత పరమైన భౌతికశాస్త్రంలో డాక్టరేట్ కొరకు పని చేస్తూ ఇక్కడ పనిచేశారు. ఈ సమయంలో, ఆయన కాస్మిక్ కిరణాల యొక్క శోషణగుణం మరియు ఎలక్ట్రానుల ధారాళ ఉత్పత్తిలో బలమైన పరిశోధనను చేశారు.

మహాభారతం

అర్జునుని దగ్గర ఎలాంటి బాణాలున్నాయో, వాటిని ఎప్పుడు ఎలా ప్రయోగిం చాలని అతను అనుకుంటున్నాడో...అన్నీ నాకు తెలుసు. అన్నీ తెలుసుకునే యుద్ధరంగానికి వచ్చాను. కాబట్టి నువ్వేమీ కంగారుపడనవసరం లేదు. అందుకు తగినట్టుగానే నేనూ సిద్ధం గానే ఉన్నాను. సర్పముఖాస్త్రం ఉంది నా దగ్గర. అది ఎలాంటి వారినయినా నేల కూల్చగలదు. కృష్ణార్జును లిద్దరిలో ఎవరో ఒకరు దానికి బలికాక తప్పదు. మిగి లిన వ్యక్తి భార్గవాస్త్రంతో సరి! యాదవ పాండవ వీరు ల్లో ఇటు కృష్ణుడు, అటు అర్జునుడే ముఖ్యులు. వారిని చూసుకునే ధర్మరాజు రెచ్చిపోతున్నాడు. ఇప్పుడిక వారి ఆటలు సాగవు. పాండవ పక్షపాతంతో నోరు పారేసు కుంటున్నావు. మంచిది కాదు. మళ్ళీ ఇలాగే మాట్లాడితే నీ నాలుక కోసేస్తాను. జాగ్రత్త” అన్నాడు కర్ణుడు.'మద్ర దేశంలోని వారంతా పాపులనే అంటారంతా. నువ్వు ఆ దేశానికి రాజువి. సరిపోయావు. కుటిలాత్ములు, కృత ఘ్నులు, దురాత్ములు, స్వార్థపరాయణులున్న దేశానికి రాజువంటేనే తెలుస్తోంది, నువ్వెలాంటి వాడివో! నీతో నాకెందుకు? సారథిగా రథాన్ని నడుపు! చాలు! యు ద్ధంలో పోరాడి చనిపోవడం కన్నా మించింది లేదు. అది స్వర్గంతో సమానం. నువ్వు ఎంతగా నన్ను ఈస డించినా, దుర్భాషలాడి నా మనసు గాయపరిచినా నేను నీరసించిపోను. అర్జునుణ్ణి వదలను. మళ్ళీ నోరె త్తావో ఈ గదాయుధంతో నీ తల ముక్క ముక్కలు చేస్తా ను. జాగ్రత్త” అన్నాడు కర్ణుడు. ఆ మాటలకి కొంచెం తగ్గాడు శల్యుడు. గొంతును సవరించుకుని ఇలా అన్నా డు.“సారథిని! నీకు మంచి చెడులు చెప్పడం నా విధి! అందుకే చెప్పాను. పైగా దుర్యోధనుని కోరిక మేరకు నీకు సారథిని అయ్యాను. అంతేగాని, నాకిష్టం అయి కాదు.అది గుర్తించకుండా నోటికొచ్చినట్టుగా నన్ను అంటున్నావు. అయినా సరే! నేను చెప్పదలచుకున్నది చెబుతూనే ఉంటాను. గదతో నా తల పగలగొడతా నంటున్నావు. అంత తప్పు నేనేం చేశానయ్యా”చేసింది చాలదా? అన్నట్టుగా చూసిన కర్ణునితో మళ్ళీ ఇలా అన్నాడు. “అయినా నీ సామర్థ్యాలు నాకు తెలియనవి కావు. ఘోషయాత్రలో అర్జునుని ఎదిరించలేక



నువ్వు ఎక్కడ తల దాచుకున్నావో అందరికీ తెలుసు. దుర్యోధనుణ్ణి అర్జునునికి అప్పజెప్పి మరీ పరుగులంకించుకున్నావానాడు. చూడూ! కృష్ణార్జునుల్ని ఆ ముక్కం టే ఏమీ చేయలేడు. నువ్వేం చేయగలవు? అర్జును నితో ఒంటరిపోరు ఒంటరిపోరంటూ ఉవ్విళ్ళూరుతు న్నావు. వద్దు! ప్రాణాల మీదికి ఎందుకు తెచ్చుకుం టావు. దుర్యోధనుని మెప్పు కోసం ప్రాణాల్ని బలి పెట్టకు! నా మాట విను..”“వినను! ఈ రోజు నేనో అర్జునుడో ఎవరో ఒకరే ఉండాలి ఈ భూమ్మీద. అంతే” అన్నాడు

పరశురాముని శాపం! కర్ణుని కలత!

కర్ణుడు.“దయచేసి రథాన్ని ముందు కు పోనీయ్” అన్నాడు. పోనిచ్చాడు శల్యుడు. ఇద్దరూ మౌనంగానే ఉన్నారు. కాస్సేపటికి కర్ణుడే కల్పించు కుని ఇలా అన్నాడు.“శల్యమహరాజా! పరశురాముని శాపం, ఒకానొక బ్రాహ్మణోత్తముని శాపం లేకుంటే ఏనాడో కృష్ణార్జునులను మట్టి కరిపించేవాణ్ణి. అవి ఉండడం వల్లే కాస్తంతగా నిరాశ చెందుతున్నాను” కర్ణుడికి గతం గుర్తుకు రాసాగింది. అంతా బొమ్మ కట్టినట్టుగా కనిపించసాగింది.దివ్యాస్త్ర సంపత్తి కోసం పరుశురాముని ఆశ్రయించాడు కర్ణుడు.“నీ కులం” అడిగాడు పరశు రాముడు.“బ్రాహ్మణుణ్ణి” చెప్పాడు కర్ణు డు. ఆనందంగా కర్ణుని శిష్యునిగా స్వీకరించాడు పరశురాముడు. గురువు అడుగులకు మడుగులొగ్గసాగాడు కర్ణుడు. అత్యంత ఆదరంతో కర్ణునికి భార్గవాస్త్రం, బ్రహ్మాస్త్రం ప్రసాదించాడు పరశురాముడు. పెను ప్రమా దంలోనే వాటిని వినియోగించాలని చెప్పాడు. 'సరే'న న్నాడు కర్ణుడు.

ఒకనాడు కర్ణుని ఒడిలో పడుకుని పరశురాముడు నిద్రపోతున్నాడు. అంతలో కీటకం ఒకటి కర్ణుని తొడను తొలచి అందులోకి ప్రవేశించింది. రక్తధార ప్రవహిస్తున్నా, భరించలేని బాధ వేధిస్తున్నా తట్టుకున్నాడు కర్ణుడు.

పరశురామునికి నిద్రాభంగం కలగరాదని అతని ఆలోచన. అందుకే తట్టుకున్నాడు. ఇంతలో పరశురామునికి మెలకువ వచ్చింది. అక్కడ రక్తధారను చూశాడతను.“ఏం జరిగింది” అడిగాడు. జరిగిందంతా చెప్పాడు కర్ణుడు.“బ్రాహ్మణుడు ఇంతగా తట్టుకోలేడు. నిజం చెప్పు? నీదే కులం” ఆగ్రహోదగ్రుడయ్యాడు పరశురాముడు.“నాది సూతకులం” చెప్పాడు కర్ణుడు.“దుర్మార్గుడా! కపట వేషంతో బ్రహ్మాస్త్రం సాధించావు కదూ! నీకది తగిన సమయంలో గుర్తుకు రాదుగాక రాదు. మృత్యుముఖంలో ఉన్నప్పుడే నీకది గుర్తుకు వస్తుంది. భార్గవాస్త్రం కూడా అంతే! కష్టకాలంలో నీకది గుర్తు రాదు. ఇది నా శాపం” అన్నాడు పరశురాముడు. అక్కణ్ణుంచి చరచరా వెళ్ళిపోయాడు. అంతలో కీటకం కూడా అదృశ్యమయింది. అయితే ఆ కీటకం దేవేంద్రుడని కర్ణుడు గుర్తించాడు. అర్జునుని రక్షించాలని తననిలా హింసించాడనుకున్నాడు కర్ణుడు.


మాట్లాడుతున్న సీతారాం


ఎమ్మెల్యే పీలాపై సీబీఐకి ఫిర్యాదు

ప్రధాని, రాష్ట్రపతి దృష్టికి టి.వెంకుపాలెం భూముల సమస్య

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ నాలుగున్నరేళ్ల పరిపాలనలో చేసిన అక్రమాలపై విచారణ జరిపి, ఆయన దోచుకున్న ప్రజాధనాన్ని తిరిగి వెనక్కి తీసుకోవాలని జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం సీబీఐను కోరారు. టి.వెంకుపాలెం రైతులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో ఢిల్లీలో మూడు రోజులపాటు దీక్ష చేసిన ఆయనను అరెస్టు చేసి ఢిల్లీ పోలీసులు దక్షలు భగ్నం చేసిన సంగతి తెలిసిందే. అయితే సీతారాం మాత్రం ఎంతమాత్రం వెనుకడుగు వేయకుండా కార్యాచరణను మరింత ఉధృతం చేశారు. దీనిలో భాగంగానే ఆయన బుధవారం ఢిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

దానికి తన వంతు సూత్రప్రాయమైన ఆధారాలు అందజేసిన ఆయన వీలైనంత త్వరగా దర్యాప్తు చేయాలని అధికారులను కోరారు. దీనికి ముందు ప్రధాని, రాష్ట్రపతికి వారివారి కార్యాలయాలల్లో వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా సీతారాం టి.వెంకులపాలెం రైతుల సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనా రాయణ కలిపి రైతులకు చేస్తున్న అన్యాయాన్ని వివరించారు. దాంతో పాటుగా ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అక్రమాలపై ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. ఎమ్మెల్యే పీలా అన్యాయాలపై ఫిర్యాదు చేయడానికి సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ అపాయింట్మెంట్ కోరగా గణతంత్ర దినోత్సవం కారణంగా కుదరలేదన్నారు. మరో వారం రోజులలో విజిలెన్స్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని సీతారాం ఈ సందర్భంగా తెలిపారు.

సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి



అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని ఏఎంఏఎల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ - 3 ఆధ్వర్యంలో బుధవారం నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాస్ చంద్రబోస్ విగ్రహానికి పూలదండవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.జయబాబు, పర్యవేక్షకురాలు పి.అనురాధ, ఎస్.వాసుదేవరావు, డాక్టర్ ఎం.హరిబాబు, బీఎంవీపీ నాయుడు, ఎన్.శ్యామల, ఏఎస్ఎన్ మూర్తి, ఎం.కొండలరావు పాల్గొన్నారు.

26న వైన్‌షాపులు మూసివేయాలి

ట్రాఫిక్ సీఐ కిరణ్‌కుమార్


మాట్లాడుతున్న సీఐ కిరణ్‌కుమార్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఈ నెల 26 రిపబ్లిక్‌డేని పురస్కరించుకొని పట్టణ పరిధిలో గల మద్యంషాపులను, బార్‌లను మూసివేయాలని ట్రాఫిక్ సీఐ కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఉదయం మద్యంషాపు యజమానులతో ఆయన ఛాంబర్‌లో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడుతూ అదే రోజు గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవం అయినప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు షాపులను మూసివేసి తమకు సహకరించాలని కోరారు. ఈ నిబంధనలను అతిక్రమించిన షాపులవారిపై కేసులను నమోదు చేసేందుకు వెనుకాడేదిలేదని ట్రాఫిక్ సీఐ కిరణ్‌కుమార్ అన్నారు. వైన్‌షాపుల యూనియన్ ప్రతినిధులు కొణతాల వాసు, విల్లూరి గణేష్ మాట్లాడుతూ 25వ తేదీ సాయంత్రానికే షాపులకు ఎక్సైజ్ అధికారులు షాపులకు సీళ్లు వేస్తారని, ఇందుకు సంబంధించిన నోటీసులకు కూడా తమకు ఎక్సైజ్‌శాఖ నుంచి అందాయని వీరు తెలిపారు. సమావేశంలో మోహన్, ప్రకాష్, వాసు పాల్గొన్నారు.

అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే కఠిన చర్యలు



పట్టణ సీఐ తాతారావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఉత్సవాల సందర్భంగా అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ తాతారావు అన్నారు. బుధవారం ఉదయం పట్టణ సీఐగా తాతారావు బాధ్యతలు స్వీకరించారు. విశాఖ వీఆర్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ముందుగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీనూకాంబిక అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా మోదకొండమ్మ అమ్మవారి తీర్థం

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మండలం వమ్మలి గ్రామంలో బుధవారం శ్రీమోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం ఆలయ కమిటీ ఛైర్మన్ ఉగ్గిన వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఉగ్గిన వెంకటరమణ మాట్లాడుతూ ఆలయం ముందు ఆవరణలో విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు సుమారు లక్ష రూపాయల విలువ గల తులసీ క్రాంతి అనే పథకంలో లైట్లను ఏర్పాటు చేశారని తెలిపారు. విశాఖపట్టణానికి చెందిన డాక్టర్ బి.భాస్కరరావు ఎలక్ట్రానిక్ డమరకం ఏర్పాటు చేశారని చెప్పారు. అమ్మవారి తీర్థంలో తాడేపల్లిగూడెం వారిచే శక్తి వేషాలు, అమలాపురంవారిచే గరగల డ్యాన్సులు, జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మార్టేరు ప్రేమ్‌కుమార్ సినీ రికార్డింగు డ్యాన్సు ఏర్పాటు చేశామన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జి పంపిణీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేశారు.

ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు


నేతాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగులలో బుధవారం ఉదయం శ్రీసుభాస్ చంద్రబోస్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ గౌరవ అధ్యక్షులు దంగేటి సూర్యారావు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేతాజీ నగర్‌లో ఉన్న నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలను అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డాది వరలక్ష్మి, డిగ్రీ కళాశాల ఛైర్మన్ శ్రీనాధు శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు గౌరీపట్టపు జగన్నాథరావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, నందారపు వెంకటరమణ, మండల తయారామ్, ఎస్.గంగాధరరావు, జి.దామోదర్‌రావు, అలమండ సూర్యారావు, కోర్ని దేముడు, టి.నూకరాజు, వేమన గోవింద్, దేవీ ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా గవరపాలెం గౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపు



అనకాపల్లి, న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతిగాంచిన గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవారాజాన్ని పురస్కరించుకుని బుధవారం రికార్డు స్థాయిలో సారె ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవం ఎంత విశిష్టతను దక్కించుకుందో ఈ సారె ఊరేగింపు అనేది కూడా అంతే ప్రత్యేఖతను గడించుకుంది. మునుపటి సంవత్సరం కంటే కూడా ఈ ఏడాది మరింత గొప్పగా ఊరేగింపు జరిగింది. గవరపాలెం ప్రాంతంతో పాటుగా, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు కూడా తమతమ ఇళ్లలో ప్రత్యేకంగా తయారు చేసిన పిండి వంటలను ఈ ఊరేగింపులో ప్రదర్శించారు. అమ్మవారికి సారె సమర్పించడం అనేది ఏటా వస్తున్న ఆనవాయితీ. ఈ ఊరేగింపునకు స్థానికులు తమతమ బంధువులను కూడా ఆహ్వానిస్తారు. వారితో కలిసి ఎంతో నిష్టతో వండిన పిండి వంటలను అమ్మవారికి సమర్పించే క్రమంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. సతకంపట్టు నుంచి బయల్దేరిన సారె ఊరేగింపు మునసబు గారి వీధి, చినరామస్వామి కోవెల, విజ్ఞాన సమితి, పెదరామస్వామి కోవెల, కొణతాల సుబ్రహ్మణ్యం గారి వీధి, గంగరావి చెట్టు, దిబ్బవీధి, అగ్గిమర్రి చెట్టు, వేగి వీధి, చింతావారి వీధి, మెయిన్‌రోడ్డు, గౌరీ గ్రంథాలయం రోడ్డు, పార్కు సెంటర్, వెంకన్నకొట్టు జంక్షన్, గౌరమ్మ గుడి వరకు ఈ సాగింది. బూరెలు,గారెలు,లడ్డూలు,అరిసెలు,చక్కిలాలు వంటి సాంప్రదాయ పిండి వంటలతో పాటుగా పలు రకాల తీపి పదార్థాలు ఈ ఊరేగింపులో కనువిందు చేశాయి. వాటిని మహిళలు ఎంతో భక్తితో తలపై ఉంచి ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు. ఈ సారె ఊరేగింపు కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కమిటీ ప్రతినిధులు కొణతాల వెంకట వరప్రసాద్, కొణతాల శ్రీనివాసరావు, కొణతాల మురళీకృష్ణ, పెంటకోట వెంకట సత్యనారాయణ, పీవీ రమణ, దాడి కృష్ణ, మద్దాల శంకరరావు, కొణతాల ప్రసాద్, కొణతాల చంద్ర, బుద్ద భూలోకనాయుడు, కాండ్రేగుల వాసు, కాండ్రేగుల విస్సు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాలయాల మనుగడను కాపాడాలి

ఎమ్మెల్సీ పప్పలకు వినతిపత్రం ఇచ్చిన కోర్ కమిటీ

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఎలమంచిలి నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టి తమ మనుగడను కాపాడాలని పాఠశాలల కోర్ కమిటీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావుకు వినతి పత్రం అందించారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యుత్ ఛార్జీలు అవ్వడంతో వెంకటగిరి 2 నుంచి 7 మార్చాలని, అలాగే సెక్షన్ ప్రభుత్వం 60 నుంచి 40కి తగ్గించే యోచనలో ఉందని, సెక్షన్‌కి అరవై మంది కొనసాగించే



విధంగా ఉండాలని, పదో తరగతి పరీక్షా కేంద్రాలలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని ఈ వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల మనుగడ కాపాడటం వలన నిరుద్యోగుల ఉపాధి కాపాడినట్లు అవుతుందని కోర్ కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీలో ఉన్న గౌరీ పబ్లిక్ స్కూల్, సెయింట్ జూడ్ స్కూల్, అలివేలు మంగ స్కూలు, విజ్ఞాన భారతి స్కూలు, మధర్ సాయి స్కూలు యాజమాన్యాల బీవీ ప్రసాద్, బషీర్, రీడ్ రిక్కి, దొడ్డి శ్రీనివాస్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.


ఎడ్లబళ్లు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎడ్లబళ్ల పందెంలో మామిడివాడ ప్రథమస్థానం

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో గల కొత్తపాలెం గ్రామంలో శ్రీఆంజనేయస్వామి తీర్థ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారు నిర్వహించిన ఎడ్లబండ్ల పందెంలో కొత్తపాలెం, తెరువుపల్లి, గోకివాడ, మామిడివాడ గ్రామాల ఎడ్ల బళ్లు పాల్గొనగా మామిడివాడకు చెందిన జి.రాము 10పాయింట్లు 75సెకండ్లలో గీతదాటి ప్రథమ స్థానం కైవసం చేసుకోగా గోకివాడ గ్రామానికి చెందిన బి.గోవిందు 19.67 సెకెన్లలో గీతదాటి ద్వితీయ స్థానం కైవసం చేసుకోగా, తెరువుపల్లి గ్రామానికి చెందిన టి.గిరిధర్ తృతీయస్థానం, కొత్తపాలెం గ్రామానికి చెందిన రాపేటి ప్రకాష్ నాలుగవ స్థానంలో నిలిచారు. గెలుపొందిన ఎడ్లబళ్లు రైతులకు కమిటీవారు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీవారు దాడి లక్ష్మణరావు, ఆడారి అప్పారావు, పిల్లా ఆదిబాబు, వెంకట్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీగౌరీపరమేశ్వరుల కళ్యాణం



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్రాలో ప్రసిద్ధిగాంచిన గవరపాలెం శ్రీగౌరీపరమేశ్వరుల కల్యాణాన్ని ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు దంపతులు, పెంటకోట నాయుడు దంపతులు నిర్వహించారు. ఈ నెల 26వ తేదీన గవరపాలెం గౌరీపరమేశ్వరుల ఉత్సవాన్ని నిర్వహించేందుకు కమిటీ ప్రతినిధులు ముమ్మర ఏర్పాట్లను చేస్తున్నారు.

ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కార్యాలయంలో పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ఐటీశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయపార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర, కొణతాల రత్నకుమారి, పొలిమేర నాయుడు, కొణతాల నూకునాయుడు, పొలమరశెట్టి వేణు, తలారీ లక్ష్మీ ప్రసాద్, మిర్చి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

కార్యకర్తలకు సూచించిన ప్రభుత్వవిప్ గణబాబు



ఎన్ ఏ డి,న్యూస్ లీడర్): జీవీఎంసీ 42వ వార్డు శాంతినగర్ లోని ఉమియా భవన్ కళ్యాణ మండపంలో టిడిపి సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంది స్తున్న పథకాలను ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు. పథకాలు అమలులో ఎదు రువుతున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాల న్నారు. వార్డుల్లో ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేదల సంక్షేమ మే టిడిపి ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కళ్యాణ మిత్ర, సాధికార మిత్ర,భీమా మిత్ర కార్యకర్తల తో మాట్లాడి బూతుల వారీగా సమావేశం నిర్వహిం చారు.రానున్న ఎన్నికల సమయం దగ్గర పడుతున్నం దున ఓటర్లను ఏ విధంగా ఆకర్షించాలో వివరించారు. పశ్చిమ నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలకు, శాశ్వత పరిష్కారం మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. పలువురు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో 41వార్డు అధ్యక్షులు పెంటకోట త్రినాథరావు శరగడం రాజశేఖర్ ,42 వార్డు కార్యదర్శి పూసపాటి బలభద్ర రాజు, యలమంచిలి ప్రసాద్ ,67 వార్డు అధ్యక్షుడు నమ్మి శ్రీను, నగర కార్యాదర్శులు బొమ్మిడి రమణ నరవ పైడిరాజు , రంజిత్ కుమార్, కార్తీక్ (కుట్ట), సాంబశివరావు, వార్డు మహిళా కార్యదర్శి కృష్ణవేణి, బొత్స గౌరీ, కన్నా, అప్పారావు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి



నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని గాంధీనగరం జీవీఎంసీ ప్రైమరీ స్కూలులో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 123వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు ఐ.శోభారాణి, సంస్థ ప్రతినిధులు సుభాస్ చంద్రబోస్ చిత్రపటా నికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సంస్థ అధ్యక్షులు కాళ్ల శివశంకర్ నేతాజీ గొప్పదేశ భక్తుడని, తాను నమ్మిన విలువల కోసం చివరి వరకు పోరాడిన మహాయో ధుడని, భారతీయ సైనిక వ్యవస్థను రూపొందించి బ్రిటీష్ వారితో ప్రత్యక్ష యుద్దానికి పాల్పడటం ద్వారా దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కాళ్ల శివ శంకర్, సహ కార్యదర్శి బీవీవీ ప్రసాద్, హేమంత్, రాజేశ్వరి, రవీంద్ర, స్వాతి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేనపార్టీలో ఆధ్వర్యంలో...

భారత దేశ స్వాతంత్ర్య యోధుడు స్వర్గీయ సుభాస్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సుభాస్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాడి బుజ్జి, దాడి పరదేశినాయుడు, సురభి హరీష్, వాకాడ మధన్, మారిశెట్టి శ్రీను, వెల్లంకి గోవిందు, మళ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో తీర్థాల సందడి

హాజరైన మంత్రి గంటా, ఎంపి ముత్తంశెట్టి.
జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎమ్మెల్యే పంచకర్ల

అచ్యుతాపురం రాంబిల్లి న్యూస్‌లీడర్: పల్లె గ్రామాల్లో సందడిగా తీర్థాలు సంబరాలు హరిపాలెం లో బెండపూడి సాధు తీర్థం లో భక్తి గీతాలాపన భజనలు చిడతలు ఎడ్ల బండ్ల పోటీలు జరిగాయి అలాగే లాలం ఎరికి రెడ్డి నాయుడు తీర్థం ఘనంగా నిర్వహిం చారు ఈ సందర్భం గా జిల్లాస్థాయి క్రీడాకారులు భారీ సంఖ్యలో పోటీలకు హాజరయ్యారు ఈ పోటీలకు మహిళ కబాడీ సెటిల్ కోకో కబడ్డీ పోటీలు వారా హోరీగా





జరిగాయి దీనితో పాటుగా గుర్రాల పరుగు పోటీలు ప్రజలను ఎంతగానో ఆకట్టు కున్నాయి ఈ కార్యక్రమాలకు జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన నాయకులు ప్రజలతో గ్రామాల్లో అన్ని రహదారులు నిండి పోయి సంస్కృత నృత్యాలు జానపదాలు కళల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి లాలం భాస్కర్ రావు కుటుంబం నిర్వహించే ఈ ఉత్సవాల్లో వేలాది మంది అన్న సమారాధన మహిళలకు చీరల పంపిణీ మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి గంటా శ్రీనివాసరావు అనకాపల్లి ఎంపీ మూత్తం శ్రీనివాసరావు జడ్పీ చైర్ పర్సన్ లాలం భవాని జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఉత్సవాల్లో పాల్గొన్నారు. పల్లెల్లో గ్రామాల్లో సందడిగా తీర్థాలుః ఉత్కంఠంగా బాలికల కబడ్డీ పోటీలు : ఆకట్టుకున్న గుర్రాల పరుగు పోటీలు.

బ్రాండిక్స్‌లో శాశ్వత ఆరోగ్యకేంద్రం

నిర్మాణ పనులు వేగవంతం చెయ్యాలని దొరస్వామి సూచనలు



అచ్చుతాపురం, న్యూస్‌లీడర్: బ్రాండిక్స్ ఆవరణంలో రూ.80 లక్షల తో శాశ్వత ఆరోగ్య కేంద్రం పేద ప్రజలు కోసం బ్రాండిక్స్ నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం మహిళా శిబిరాలు శాశ్వతం చేయడానికి నిర్ణయం తీసు కున్నామని బ్రాండిక్స్ ఇండియన్ పాట్నర్ దొరస్వామి తెలిపారు బ్రాండిక్స్ అపెరల్ సిటీ పరిధిలో సకల సౌకర్యాలతో పేద ప్రజలకోసం ఉన్నతమైన వైద్యం అందరికీ ఉచితం బ్రాండిక్స్ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్నవని దొరస్వామి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విశాఖ జిల్లా గ్రామాన్ని ప్రజలందరూ ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆరోగ్యం ఉండాలనే లక్ష్యంతో ఈ సేవలు అందివ్వడంలో ప్రతివారం వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలి పారు. ఈ సేవలు మరింత మెరుగ్గా అందిం చేందుకు కొత్తగా ఆరోగ్య కేంద్రం నిర్మిస్తున్నా మని తెలిపారు ఈ ఆరోగ్య కేంద్రం చుట్టుప్ర క్కల గ్రామీణ వాతావరణం ఉట్టిపడే లా ఆహ్లాదం పంచే విధముగా ఈ విధముగా దీనిని నిర్మించినట్లు ఆయన చెప్పారు వైద్య శిబిరానికి వచ్చేవారు ఆసుపత్రికి వచ్చినట్లు కాకుండా సొంత ఇంటికి వచ్చినట్లు భావించే విధంగా ఇది ఉంటుందని తెలిపారు మానసికంగా ఆరో గ్యంగా ఉంటేనే శారీరిక ఆరోగ్యానికి అవకా శం ఉంటుందని అందుకే ఈ కుటీ రం మాదిరిగా నిర్మించినట్లు అయిన తెలిపారు ప్రజలకు అం దుబాటులో అన్ని విధాలుగా ఉండేలా విశాల మైన భోజనం క్యాంటీన్ వెస్టిన్ టాయిలెట్స్ చుట్టుప్రక్కల పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉండేలా ఉంటుందని బ్రాండిక్స్ ఇండియన్ పాట్నర్ దొరస్వామి వివరించారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
గురువారం 24-1-2019

టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖ కింజరాపు అచ్చెన్నాయుడును నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాకుళం జిల్లా డీఆర్డీఏ పిడి కళ్యాణచక్రవర్తి మర్యాదపూర్వకంగా కలిశారు.
– న్యూస్‌లీడర్, టెక్కలి.




ఏయూలో నేవల్ ఆర్కిటెక్చర్ కోర్సులు



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ భారత నావికాదళం సిబ్బందికి మెరైన్ ఇంజనీరింగ్, నేవల్ ఆర్కిటెక్చర్‌లో బిటెక్ కోర్సులను నిర్వహించనున్నట్లు వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు వర్సిటీ పాలక మండలి సమావేశ మందిరంలో నావికాదళం అధికారులతో జరిగిన సమావేశంలో నిర్ణయించారు. 2019–2020 విద్యా సంవత్సరం నుంచి నూతన కోర్సులను నిర్వహించను న్నారు.ఐఎన్ఎస్ విశ్వకర్మ కమాండింగ్ ఆఫీసర్ కమోడోర్ సంజయ్ కపూర్, కమోడోర్ రాజీవ్ శర్మ, గ్రూప్ కెప్టెన్ శక్తి శర్మలు సమావేశంలో పాల్గొన్నారు. నావికాదళం సిబ్బందికి 26 వివిధ టెక్నికల్ ట్రేడ్‌లలో డిప్లమోల నిర్వహణ, అధికారులకు పీజీ డిప్లమో ఇన్ మేనేజ్‌మెంట్ కోర్సుల నిర్వహణ అంశాలపై చర్చించారు. కాలేజ్ ఆఫ్ వార్‌ఫేర్ అధికారులకు ఏయూలో ఎంఏ పొలిటికల్ సైన్స్, స్ట్రాటజిక్ స్టడీస్ కోర్సుల్లో ప్రవేశం కల్పించనున్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, మెరైన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి వి.వి.ఎస్ ప్రసాద్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర్ రెడ్డి, రక్షణ రంగాల కోర్సుల సమన్వయకర్త ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలపై విజిలెన్స్ తనిఖీలు



శ్రీకాకుళం, న్యూస్‌లీడర్: శ్రీకాకుళం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు అధి కారులు నిర్ధారించారు. ప్రభుత్వ ఆదేశా ల మేరకు విజిలెన్స్ అధి కారులు, తూని కలు కొలతల శాఖ అధికారులతో కలసి నాలుగు బృందాలుగా ఏర్పడి జిల్లాలో ని అయిదు మండలాల పరిధిలోని 14 కొనుగోలు కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాంతీయ నిఘా అధికారి టి.హరికృష్ణ నేతృత్వంలో పాతపట్నం, మెళియాపుట్టి, సారవకోట, సీతంపేట, బూర్జ మండలాల్లోని వెలుగు, పీఏసీఎస్, డీసీఎంఎస్‌ల నిర్వహణలోని కేంద్రాలను తనిఖీ చేశారు. మొత్తం 14 కేంద్రాలకు గాను కేవలం అయిదు మాత్రమే అధికారులు వెళ్లిన సమయానికి తెరుచుకుని ఉండటం గమనార్హం. మిగిలిన తొమ్మిది కేంద్రాల ఇన్‌ఛార్జులకు విజిలెన్స్ అధికారులు ఫోన్ చేయగా.. నలుగురే స్పందించి వచ్చారు. మిగిలినవారు స్పందించలేదని ప్రాంతీయ నిఘా అధికారి టి.హరికృష్ణ తెలిపారు. కొన్ని కేంద్రాల్లో సేకరించిన ధాన్యం నిల్వాకు గోదాం సదుపాయం కూడా లేదని, అన్నింటిలోనూ నిబంధనలకు అనుగుణంగా దస్త్రాల నిర్వహణ లేదని, తూనిక యంత్రాలు, తేమను తెలిపే మీటర్లు అసలు పనిచేయకుండా పోయాయని తాము గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. పాతపట్నం, మెళియాపుట్టి మండలాల్లో వెలుగు, సీపీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రాల్లో ఇంతవరకు అసలు బస్తా కూడా ధాన్యం సేకరణ జరగలేదని గుర్తించామని ఆయన తెలిపారు. అన్ని కేంద్రాల్లోనూ అసలు ధాన్యం సేకరిం చకుండానే చేస్తున్నట్లు దస్త్రాల్లో తప్పుగా నమోదు చేస్తూ, సదరు ధాన్యాన్ని రైతుల నుంచి నేరుగా రైసు మిల్లులకు దళారుల ద్వారా పంపుతున్నట్లు తాము కనుగొ న్నామని ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా అసలు తెరుచుకోని కేంద్రాల వద్ద రైతులను విచారించగా వారు ధాన్యాన్ని కొను గోలు కేంద్రాల వద్దకు తీసు కొచ్చామని, మూతపడి ఉండటం వల్ల, అధికా రుల నుంచి స్పందన లేక పోవడం వల్ల, ఆవరణలోనే బయట బస్తాలు పెట్టి వెళ్లిపోవాల్సి వచ్చిందని' చెప్పారన్నారు.. తనిఖీల్లో విజిలెన్స్ సీఐలు చంద్ర, కృష్ణ, సహాయ జియాలజిస్ట్ రాజు, డీసీటీవో తారకరామారావు, ఎస్.ఐ. కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

సిరిమాను ఎక్కిన శంబర పోలమాంబ

- అత్యంత వైభవంగా సాగిన సిరిమానోత్సవం
- అధికారుల మధ్య సమన్వయ లోపం
- భక్తులకు తప్పని ట్రాఫిక్ ఇక్కట్లు
- పోలీసుల అత్యుత్సాహంపై రేగిన విమర్శలు



సాలూరు, న్యూస్‌లీడర్ : సిరిమానోత్సవం సందర్భంగా శంబర పోలమాంబని దర్శించుకునేందుకు విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం, ఒడిశా, చత్తీస్‌గఢ్.. ఒక్కటేమిటి ఎక్కడెక్కడి నుంచో లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. అమ్మ పండగ వరుసగా పదివారాలు నిర్వహిస్తుండడంతో ఈసారి సిరిమానోత్సవానికి భక్తుల తాకిడి తగ్గింది. ఉత్సవాన్ని తిలకించేందుకు గతంలో 3 నుంచి 4 లక్షల వరకూ వచ్చే భక్తజనం ఈ ఏడాది మాత్రం 2 లక్షలకు మించి ఉండరని అంచనా వేస్తున్నారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తుల శరణుఘోషతో శంబర పోలమాంబ ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఉదయం 9 గంటలు దాటిన తరువాత భక్తుల తాకిడి మరింత పెరిగింది. ప్రధానంగా చదురుగుడి, వనంగుడి వద్ద క్యూలైన్లలో బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు. క్యూలైన్లలో తప్ప వెనక నుంచి ఆలయంలోకి ప్రవేశించకుండా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేయడంతో ఎలాంటి ఇబ్బందులు లేకపోయాయి. వనం గుడి వద్ద వేపచెట్టుకు అమ్మవారి అంశగా పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. సత్యసాయి సేవాసమితికి చెందిన కార్యకర్తలు భక్తులకు మంచినీళ్లు ఇచ్చారు. దేవాదాయశాఖ మంచినీటితో పాటు చిన్నపిల్లలకు పాలు అందించి సహకరించారు. జడ్పీ అధ్యక్షురాలు శోభా స్వాతిరాణి, ఆమె భర్త గణేష్‌లు వనం గుడి వద్ద భక్తులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. బూంది, పులిహోర ఉచిత ప్రసాదం ఇస్తామని చెప్పడమే తప్ప అదెక్కడా ఇచ్చిన దాఖలాలే లేవని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు శోభాస్వాతిరాణి, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, పార్వతీపురం ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, సాలూరు పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ విజయకుమారి, మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, కలెక్టరు హరిజవహర్‌లాల్, జిల్లా వైద్యశాఖాధికారిణి విజయలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ సుబ్బారావు తదితరులు పోలమాంబని దర్శించుకున్నారు. ఐటీడీఏ పీవో లక్ష్మీశా, సబ్‌కలెక్టరు టి.ఎస్.చేతన్‌లు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలమాంబ సంబరాన్ని రాష్ట్ర ఉత్సవంగా గుర్తించాలంటూ ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టరు హరిజ వహంలాల్ మీడి యాకు తెలిపారు.

అవస్థలు తప్పలేదు...: ముందుగా ఘటాలు కదలగా ఆ వెనుకే సిరిమానుని తొలుత గిరడవారింటికి, కుప్పిలి వారింటికి, మునసబు ఇళ్లకు తీసుకెళ్లారు. మార్గమధ్యలో భక్తులు అరటిపళ్లు విసురుతూ తమ మొక్కుబడులు తీర్చుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సిరిమాను నడిమివీధి, పణుకువీధి, గొల్లవీధి, గాంధీనగర్ వీధి మీదుగా చదురుగుడి రోడ్డు కూడలికి చేరుకుంది. సిరిమానోత్సవం జరుగుతున్నంతసేపు శంబర వీధుల్లో జనం కిక్కిరిసిపోవడంతో సిరిమాను రథం ముందుకు కదలడానికే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. పోలీసులు రోప్ పార్టీ బృందం ఎప్పటికప్పుడు భక్తుల్ని ఖాళీ చేయించి సిరిమాను తిరిగేందుకు వీలుగా దారి ఏర్పరిచారు. మొత్తంగా సిరిమాను వేడుక జాప్యం కావడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఓఎస్డీ రామ్మోహన్‌రావు, ఏఎస్పీ సుమిత్ బర్గ్, సబ్‌కలెక్టరు టి.ఎస్.చేతన్‌లు అమ్మ పండగకు కొత్తవారు కావడంతో సమన్వయం లోపించి వేడుక జాప్యం జరిగిందన్న వ్యాఖ్యలు వినిపించాయి.

పోలీసుల అత్యుత్సాహంపై విమర్శలు: చదురుగుడి వద్ద బయటకు వచ్చే సమయంలో పోలీసులు తమని కాలర్ పట్టుకుని బయటకు గెంటేశారంటూ కొందరు భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కాసేపు అక్కడ పోలీసులు, భక్తుల మధ్య వాగ్వాదం సైతం జరిగింది. ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, పార్వతీపురం ఎమ్మెల్యే చిరంజీవులు, మరికొందరు నేతలు గుడి లోపలకి వెళ్లే సమయంలో పోలీసులు అడ్డుకుని అంతా ఒకేసారి వెళ్లొద్దనడంతో ఎమ్మెల్సీ జగదీష్ కాసేపు బయటే ఉండిపోయి జనాల తాకిడి తగ్గాక అప్పుడు లోపలకు వెళ్లారు. చదురుగుడి సమీపంలోనే మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నా పోలీసులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడమూ విమర్శలకు తావిచ్చింది. సిరిమానోత్సవం ముగిశాక ట్రాఫిక్‌ని పట్టించుకోకుండా వదిలేయడంతో ఇళ్లకు తిరిగి వెళ్లే భక్తులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. కందులపదం వెళ్లే రహదారిలో సాంఘిక సంక్షేమ వసతిగృహం వద్ద ప్రైవేటు వాహనాలు రోడ్డుకు అడ్డంగా పార్కింగ్ చేయడం, పోలీసులెవరూ దరిదాపుల్లో లేకపోవడంతో ఈపీడీసీఎల్ ఎస్ఈ విష్ణు సైతం దాదాపు అరగంటకు పైగా ట్రాఫిక్‌లో ఇరుక్కుని ఇబ్బందిపడ్డారు. చదురుగుడి సమీపంలో నివసించేవారంతా పోలీసుల ఆంక్షలతో తమ గృహాలకు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కారణంగా పోలీసులకు, స్థానికులకు చిన్నపాటి వాగ్వాదాలు సైతం జరిగాయి. రూ.50తో పాటు రూ.10, ఉచిత దర్శనం క్యూలైన్ల వద్ద సైతం భక్తులకు ఎండ తగలకుండా చలువ పందిర్లు వేయడంతో ఇబ్బందులు తప్పాయి. భక్తులు కానుకలు, మొక్కులు సమర్పించుకునేందుకు వీలుగా దేవాదాయశాఖ 16 హుండీల్ని ఏర్పాటు చేసింది. ఆర్టీసీ 200 బస్సుల్ని నడిపింది.ఓఎస్డీ రామ్మోహన్‌రావు, ఏఎస్పీ సుమిత్ బర్గ్‌ల ఆధ్వర్యంలో ముగ్గురు డీఎస్పీలు, 9 మంది సీఐలు, 55 మంది ఎస్ఐలతో పాటు మొత్తంగా 700 మంది సిబ్బంది ఉత్సవాల నిమిత్తం పనిచేశారు. క్యూలైన్ల వద్ద మెటల్ డిటెక్టర్లతో పరీక్షించిన తరువాతే భక్తుల్ని లోపలకి వదిలారు. మధ్యాహ్నం 2 గంటలకే అమ్మవారి ఘటాలను చదురుగుడి నుంచి తీసుకొస్తారని చెప్పినా అది జరగలేదు. మధ్యాహ్నం 3.25 తరువాత చదురుగుడి నుంచి యాత్ర స్థలం నడివీధికి తీసుకొచ్చారు. అనంతరం ఆలయ ప్రధాన పూజారి జన్నిపేకాపు భాస్కరరావుని అమ్మవారి ఆలయం నుంచి సిరిమాను వద్దకు మోసుకొచ్చారు. సిరిమానుకి ప్రత్యేక పూజలు చేశాక భాస్కరరావు సిరిమానుని అధిరోహించారు.



కొలువుతీరిన పోలమాంబ అమ్మవారు



అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు



అమ్మవారిని దర్శించుకున్న స్వాతీరాణి


చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మన్యాల సోంబాబు

మధురవాడ న్యూస్‌లీడర్: జీవీఎంసీ 4వ వార్డు పరిధిలో ఉన్న ఆర్‌హెచ్ కాలనీ లో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రవేశపెట్టిన రెట్టింపు పింఛను కార్యక్రమంలో భాగంగా పాలభిషేకం, కేక్ కటింగ్ కార్యక్రమం వార్డు అధ్యక్షు లు మన్యాల సోంబాబు అద్వర్యంలో అంగరంగ వైభవంగాగా జరిగింది ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు, అర్బన్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీను,అర్బన్ జిల్లా, అర్బన్ జిల్లా కార్యదర్శి పోతిన ప్రసాద్ అర్బన్ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి తెర్ల నాగేశ్వరవు,అర్బన్ జిల్లా ఆర్గనైసింగ్ సేకరిట్రీ బోయి శ్రీను, అర్బన్ జిల్లా కార్యదర్శి సోడిపల్లి నారాయణరావు, అర్బన్ జిల్లా తెలుగు యువత ప్రతినిధి లికురుమోజు గోవిందరావు అర్బన్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లిషేక్ జహనార, 4వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు లోడగల జానికిరామ్, 4వ వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, 4వ వార్డు మాజీ అధ్యక్షులు లిగోలగాని సన్యాసిరావు 4వ వార్డు మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, 4వ వార్డు ఉపాధ్యక్షులు పిన్నింటి రాంబాబు, మరియు మీనా, బబ్బేలు,మంగవేణి, బీసీ సెల్ ఉపద్యక్షులు సుంకర నూకరాజ, నంబలా రమణమ్ అప్పలరెడ్డి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

10వ వార్డులో ఎంవీవీ ఉచిత వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 6గంటల నుండి కృష్ణా కాలేజీ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ కార్పొరేట్ మొల్లి అప్పారావు ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో 10వ వార్డు ప్రెసిడెంట్ గణేష్ రెడ్డి, దనేశ్‌రెడ్డి, డి.శంకర్‌రావు, పి.సన్యాసిరావు, నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్కినేనికి ఘన నివాళులు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : ప్రముఖ సినీనటులు, దాదాఫాల్కే అవార్డు గ్రహీత, పద్మవిభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వ రరావు ఆరవ వర్ధంతి సభ బీచ్ రోడ్‌లోని అక్కినేని విగ్రహం వద్ద అక్కినేని కళాసాగర్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. అక్కినేని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. విశాఖతో అక్కినేనికి వున్నా అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకొని సినీరంగంలో మహనీ యుడిగా కీర్తించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అక్కినేని కళాసాగర్ వ్యవస్థాపకులు కనకరాజు, జాతీయ అక్కినేని అభిమాన సంఘ ప్రతినిధి నవీన్ ప్రసాద్, ఉత్తరాంధ్ర అక్కి నేని ఫ్యాన్స్ అధ్యక్షు లు రమణా రెడ్డి, సిటీ వైడ్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి ఆర్ దాసు, సన్‌మూర్తి తది తరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అక్కినేనికి ఘన నివాళులర్పించారు.

మహిళలే పార్టీలకు ఓటుబ్యాంకు

రిజర్వేషన్ అమలుపై స్పందించని
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

10వ జిల్లా మహిళా మహాసభ



ర్యాలీలో పాల్గొన్న ఏపీ మహిళా సమాఖ్య సభ్యులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మహిళలను పాలకులందరు ఓటుబ్యాంకుగా వాడుకుంటున్నారని, మహిళా సాధికారత పేరుతో గద్దెనెక్కిన కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కుల్ని కాలరాస్తున్నారని విశాఖలో జరిగిన 10వ మహిళా మహాసభలో వాపోయారు. ఈ మహాసభకు ముందు డాబాగార్డెన్స్ అంబేద్కర్ విగ్రహం నుంచి అల్లిపురం సీపీఐ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి.జయలక్ష్మి, పి.దుర్గాభవాని, జిల్లా ప్రదాన కార్యదర్శి ఎ.విమల, జిల్లా అధ్యక్షురాలు డి బిమలమ్మ, నగర అధ్యక్షురాలు ఎంఎ బేగం, గౌరవ అధ్యక్షురాలు బి పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ముందుగా పార్టీ కార్యాలయంలో జండావిష్కరణ చేసి సభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గాభవాని మాట్లాడుతూ మహిళలను అడుగడుగున వివక్షకు గురిచేస్తున్నారని మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్ర్యం కావాలని పోరాడుతున్నా పాలకులు మాత్రం మహిళలను అణచివేయడానికే చూస్తున్నారని ధ్వజమెత్తారు. స్పీకర్ కోడెల శివప్రసాదరావు మహిళలను కించపరుస్తూ వంటగదిలోను, కార్‌షెడ్లలో ఉండటం మంచిదనడం దుర్మార్గమని దుయ్యబట్టారు. అయ్యప్ప దర్శనానికి మహిళలను అనుమతించాలన్న కోర్టు తీర్పునుఅమలు చేయాలన్నారు. మహిళా హక్కులను కాలరాస్తున్న ప్రధానిమోడీ గద్దె దిగాలన్నారు. ఈనెల 29 నుంచి 31వరకు ఏలూరులో జరిగే 14వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షురాలు వి జయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అభద్రతా భావంతో అన్నిరంగాల్లో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను నమ్మించి మోసంచేసిన పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ప్రజానాట్యమండలి గేయాలు మహిళలను కార్యకర్తలను ఉత్తేజ పరిచాయి. ఈ సందర్భంగాం నూతన కార్యవర్గాన్ని ఎనుకున్నారు.జిల్లా అధ్యక్షురాలిగా డి బిమలమ్మ, జిల్లాప్రధాన కార్యదర్శిగా ఎ విమల, జిల్లా ఉపాధ్యక్షురాలిగా కె భవాని, బి పరమేశ్వరి, కె వెంకయ్యమ్మ, సహాయ కార్యదర్శులుగా బి సుబ్బలక్ష్మి, ఎంఎబేగం, వరలక్ష్మి ఎన్నికయ్యారు.

కేంద్ర రాష్ట్ర విధానాలపై ధ్వజమెత్తిన పిసీసీ



శ్రీకాకుళం న్యూస్‌లీడర్ : రానున్న ఎన్నికల్లో ప్రజలను ఆకర్షించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక వర్గాల ప్రజలకు ఎన్నికల తాయిలాలు ప్రకటించడం పట్ల బీజేపీ నాయకుడు చల్లా వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తంచేయడంపై పీసీసీ అధికార ప్రతినిధులు మస్తాన్‌మహమ్మద్, రత్నాల నరసింహమూర్తి, రాష్ట్ర పిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కనుగుల చంద్రశేఖర్ విస్మయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు చేస్తున్నట్లే బీజేపీ నేతలు ఆరోపిస్తున్నా అధికార దుర్వినియోగంతో పాటు ప్రజాకర్షణ పథకాలు చంద్రబాబు చేపడుతున్నట్లే కేంద్రంలో ప్రధాని మోడీ కూడా తాయిలాలు ప్రకటించనున్నట్టు వస్తున్న వార్తలను బీజేపీ ఏవిధంగా సమర్ధించుకుంటారని ప్రశ్నించారు. దేశంలో కుబేరులు అపర కుబేరులుగా. పేదలు మరింత పేదలుగా మారుతున్నా అంతర్జాతీయ గణాంకాలు ప్రకటించడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తారు. ప్రజలకు అభివృద్ధికి సరైన నిర్ణయాలు తీసుకోక పోతే రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఘనంగా ఉదయభాస్కర్ 58వ జయంతి



పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

ఉక్కునగరం,న్యూస్‌లీడర్ జీవీఎంసీ 72వ వార్డు, సింహపురి కాలనీ కు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త స్వర్గీయ చందు ఉదయభాస్కర్ 58 వ జయంతి కార్యక్రమం వారి స్వగృహంలో నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని స్వర్గీయ ఉదయభాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ కల్మషం లేని మహోన్నత వ్యక్తి ఉదయ భాస్కర్ అని అన్నారు. మంచి సేవా గుణం కలిగిన మిత్రుడు ఉదయభాస్కర్ ఆత్మ శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ ఉదయభాస్కర్ సతీమణి విజయ, సోదరులు చందు హనుమంతరావు,రామచంద్రరావు ,బాబి , కుమారుడు చైతన్య కృష్ణ, కుమార్తె సుచరిత, అల్లుడు శ్రీకృష్ణ సతీష్ స్థానిక నేతలు పాశర్ల ప్రసాదు, పీతల విష్ణు, పిల్లల అప్పలనాయుడు, గంటల పెంటారావు అడ్డాల రామరాజు, పి.వి నరసింహరావు , ముమ్మన దేవుడు, నాని, పిల్లా జగన్మోహన పాత్రుడు దమరుసింగ్ శ్రీదేవి తదితరులు పాల్గొని చందు ఉదయ భాస్కర్ కి ఘన నివాళులర్పించారు. అనంతరం నిరుపేద వృద్ధులు మహిళలకు 500 దుప్పట్లను పంపిణీ చేశారు.

అపర భగీరథుడు చంద్రబాబు : కలిశెట్టి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలిశెట్టి అప్పలనాయుడు

శ్రీకాకుళం, న్యూస్‌లీడర్ కృష్ణమ్మను రాయలసీమకు పారించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని, రాళ్ల సీమగా మారిపోయిన రాయలసీమను మరోసారి రతనాల సీమగా మార్చాలనే దృఢ సంకల్పంతో చంద్రబాబు పని చేస్తున్నారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. నీచ రాజకీయాలకే పరిమితమైన ప్రతిపక్ష నేత సొంత జిల్లాకు కూడా నీళ్లందించిన ఘనుడు చంద్రబాబే అని అన్నారు. సీమ జిల్లాలకు కృష్ణా జలాలను అందించడంతో చంద్రబాబు చరిత్ర సృష్టించారని అన్నారు. దశాబ్దాలుగా వైఎస్ కుటుంబానికి అండగా ఉన్న పులివెందుల ప్రజల జీవితాల్లో కూడా చంద్రబాబు వెలుగులు నింపారని అన్నారు. వైఎస్ హయాంలో కేవలం కక్షలు, కార్పన్యాలకే పరిమితమైన చరిత్రను కలిశెట్టి గుర్తు చేశారు. పార్టీలు, ప్రాంతాలు, కులమతా బేధాలకు అతీతంగా పనిచేస్తున్న ఏకైక నేత చంద్రబాబే అని స్పష్టం చేశారు. 2014 తర్వాత అనంతపురం, కడప జిల్లాల్లో అనేక జలాశయాలు నేడు కళకళలాడుతున్నాయంటే ఎవరి వల్లో ప్రజలకు తెలుసని అన్నారు. మరోపక్క హంద్రీనీవా సుజల స్రవంతి పరుగులు తూస్తూ చిత్తూరు జిల్లాలో అడుగుపెట్టడం చారిత్రాత్మకమని తెలిపారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతి హామీనీ, చేసిన ప్రతి వాగ్దానాన్ని తూచా తప్పకుండా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. సాధారణ వర్షపాతం కూడా నమోదు కాక అల్లాడిపోతున్న సీమ రైతు జీవితాల్లో టీడీపీ ప్రభుత్వం వెలుగులు నింపిందని చెప్పారు. దీంతో సీమ రైతుల మనసుల్లో చిరస్థాయిగా ప్రస్తుత పాలన నిలిచిపోతుందని కితాబిచ్చారు. ఓపక్క సంక్షేమం మరోపక్క అభివృద్ధితో అందరి మనసుల్ని చంద్రబాబు గెలుస్తున్నారని అన్నారు. అందుకు నిదర్శనమే తాజాగా వంగవీటి రాధా ఉదంతమని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేస్తున్నారని అన్నారు. అందుకే టీడీపీకి కొన్ని దశాబ్దాలుగా దూరంగా ఉన్న కుటుంబాలు సైతం చంద్రబాబు అభివృ ద్ధి బాటలో అడుగులు వేస్తున్నారని కలిశెట్టి విశ్లేషించారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు వల్లే సాధ్యమనేది ప్రజలకు పూర్తిగా అర్థం అయ్యిందని ఉద్ఘాటించారు.

ఎలగెలగా..!!

బీకామ్‌లో ఫిజిక్స్.. మజాకా

బీకామ్‌లో ఫిజిక్స్.. మజాకా! చంద్రబాబుకే ఝలక్ ఇచ్చాడట. వచ్చే ఎన్నికల్లో అభ్యర్థిత్వం విషయంలో జలీల్ ఖాన్ చంద్రబాబుకు ఝలక్ ఇచ్చేలా వ్యవహరించినట్టుగా సమాచారం. ఇంతకీ అసలు కథ ఏమిటంటే.. వచ్చేసారి తను ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకోవడం లేదట జలీల్ ఖాన్. విజయవాడ వెస్ట్ నియోజకవర్గం నుంచి తన కూతురును పోటీ చేయించాలని ఈయన అనుకుంటున్నాడట. ఈ మేరకు చంద్రబాబును కలిసి.. తన కూతురును పరిచయం చేసి.. తన విన్నపాన్ని చెప్పుకున్నాడట. ఈ విషయంలో బాబు తనదైన శైలిలో.. 'చూద్దాం..' అన్నాడట. అయితే ఇంటికి వచ్చి జలీల్ ఖాన్ కొత్త హడావుడి మొదలుపెట్టాడు. విజయవాడ వెస్ట్ నియోజకవర్గం టికెట్ తన కూతురుకే ఖరారు అయ్యిందని ఈయన సంబరాలు చేయించాడట అనుచరులతో. టపాసులు కాల్పించి.. టికెట్ తన కూతురుకే దక్కిందంటూ స్వీట్లు కూడా పంచిపెట్టాడట. ఈ విషయం మళ్లీ చంద్రబాబు వరకూ వెళ్లింది.'చూద్దాం.. నియోజకవర్గంలో బాగా పనిచేయాలి..' అని చంద్రబాబు అంటే, జలీల్ ఖాన్ మాత్రం టికెట్ ఖరారు అయిపోయిందని సంబరాలు చేయించడంతో బాబే ఆశ్చర్యపోయాడట. తను ఎప్పుడు టికెట్ ఖరారు చేసినట్టుగా బాబు ప్రశ్నించాడట. ఇదంతా జలీల్ ఖాన్ మార్కు రాజకీయం అని తర్వాత అర్థమైంది.

చేపలు జారిపోతున్నాయి..




పార్టీ ఫిరాయింపుల్ని కప్పల తక్కెడ అని ఎలా అంటామో, ఎన్నికల సమయంలో నేతలు అధికార పార్టీని వీడిపోతున్న సమయంలో 'చేపలు జారిపోతున్నాయ్' అని కూడా అలాగే అంటాం. ఇప్పుడు చంద్రబాబు వల నుంచి చేపలు జారిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు జాతీయ రాజకీయాలపై ఫోకస్ పెట్టి, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పార్టీని భ్రష్టుపట్టిం చేస్తున్నారు. అఫ్‌కోర్స్ అన్ని సర్వేలూ వైఎస్సార్సీపీకి అనుకూలంగా ఫలితాలొస్తాయని తేల్చేస్తున్నాయనుకోండి.. అది వేరే సంగతి. బహుశా ఆ బెంగతోనే చంద్రబాబుకి తానేం చేస్తున్నానో అర్థం కాని పరిస్థితి ఏర్పడినట్టుంది. లేకపోతే, టీడీపీ నుంచి ప్రజా ప్రతినిధులు జారిపోతోంటే, చంద్రబాబు 'పోతే పోండి..' అన్నట్టు ఎలా వ్యవ హరిస్తారు.? ఎలాగోలా వారిని బుజ్జగించుకోవా లి కదా.! మొన్నామధ్యన ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు టీడీపీని వీడి, జనసేన పార్టీలోకి వెళ్ళిపోయారు. తాజాగా టీడీపీకి గుడ్ బై చెప్పే శారు మరో ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్‌రెడ్డి. నిజానికి చంద్రబాబు, మేడా మల్లికార్జున్‌రెడ్డిని బుజ్జగించాల్సింది పోయి, పార్టీ నుంచి సస్పెండ్ చేసేశారు. అంతకు ముందే మేడాకి ఓ రేంజ్‌లో పొగపెట్టేశారు చంద్రబాబు. ఈ టార్చర్ భరించలేక మేడా, టీడీపీకి గుడ్ బై చెప్పి వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ పంచన చేరిపోయారు. ఇక్కడితో ఈ చేపల దూకుడు వ్యవహారం ఆగేలా కన్పించడంలేదు. రానున్న పది పదిహేను రోజుల్లో మరో ఆరుగురు ఎమ్మెల్యేల వరకు టీడీపీని వీడే అవకాశముందన్న ప్రచారం జరుగుతోంది. రేసులో ఉత్తరాంధ్రకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు టీడీపీకి గుడ్ బై చెప్పబోతున్నారట. రాయలసీమ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు, అమరావతి పరిధిలో ఓ ఎమ్మెల్యే టీడీపీకి ఝలక్ ఇస్తారంటూ గుసగుసలు విన్పిస్తున్నాయి.

పవన్‌పై పూనమ్ అస్త్రం



ఎన్నికలు సమీపిస్తున్న వేళ పవన్ ను మరోసారి బద్నామ్ చేసేందుకు రంగం సిద్ధం అవుతోంది. ఇప్పటికే పవన్ వ్యక్తిగత విషయాలపైన నానా యాగీ చేస్తున్న ఓ వర్గం.. ఇప్పుడు ఏకంగా చివరి అస్త్రాన్ని ప్రయోగించాలని అనుకుంటోంది ఆ అస్త్రం పేరు పూనమ్ కౌర్. పవన్ వ్యక్తిగత జీవితంలో పూనమ్ కౌర్ ది 'ప్రత్యేకమైన' అధ్యాయం అంటారు కొందరు తెలిసినవాళ్లు. ఈ విషయంపై గతంలో కత్తి మహేష్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదే అంశాన్ని మళ్లీ తెరపైకి తీసుకురావాలని ఓ వర్గం భావిస్తోందట. ఈ మేరకు పూనమ్ కౌర్ తో వాళ్లు సంప్రదింపులు కూడా జరుపుతున్నారనే వార్తలు ఒక్కసారిగా గుప్పుమన్నాయి.తాము చెప్పిన టైమ్ కు పవన్ కు వ్యతిరేకంగా మాట్లాడితే ఏకంగా 15 కోట్ల రూపాయలు ఇస్తామంటూ పూనమ్ కౌర్ వద్దకు ఓ ఆఫర్ వచ్చింది. ప్రస్తుతం ఆ వర్గం పవన్ పార్టీ జనసేనతో పొత్తు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఒకవేళ పొత్తుయత్నాలు ఫలించకపోతే అప్పుడు పూనమ్ కౌర్ ను తెరపైకి తీసుకొచ్చే విధంగా చర్చలు సాగిస్తున్నారట.

ఇంకా ఈవీఎంల రన్నింగ్ కామెంట్రీ



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిన కాంగ్రెస్ నేతలు ఈవీఎంల గురించి ఇంకా రన్నింగ్ కామెంట్రీ చేస్తున్నారంటే అదో ముచ్చట. వాళ్లు ఓటమి అనే ఫ్రస్ట్రేషన్లో ఉన్నారని అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ నేతల తీరు ఎంత హాస్యాస్పదం అంటే.. వీళ్లు ఇటీవలే గెలిచిన మధ్యప్రదేశ్, రాజస్తాన్, చత్తీస్ గడ్ లలో ఈవీఎంలు ట్యాంపర్ కాలే దట.అక్కడ ప్రజలు కాంగ్రెస్ కావాలి, రాహుల్ కావాలి.. అంటూ తీర్పు నిచ్చారట. తెలంగాణలో మాత్రం ఈవీఎంలు ట్యాంపర్ కావడం వల్ల వీళ్లు ఓడిపోయారట. మరి ఈవీఎంలు ట్యాంపర్ చేస్తే బీజేపీకి అనుకూ లంగా చేయాలి.. అలాంటి బీజేపీ తెలంగాణ ఎన్నికల్లో కేవలం ఒకే ఒక్క సీటుతో సరిపెట్టుకుంది.ట్యాంపర్ చేసే పనే అయితే.. బీజేపీ తెలం గాణలో నెగ్గితే కాదు అనేవాడెవడు? నెగ్గకపోయినా కనీసం పరువు నిలబెట్టుకునే స్థాయిలో అయినా పదో పదిహేను సీట్లలో అయినా ట్యాం పర్ చేయించుకునే వాళ్లు కదా? ఇలాంటి లాజిక్కులు కాంగ్రెస్ నేతలకు నచ్చవు. ఈవీఎంలు ట్యాంపర్ అయ్యాయి.. వాళ్లు ఓడిపోయారు అంటేనే వాళ్లకు ఆనందం.

ఏటా 5 రోజులు అడవిలో ఉండేవాడిని: మోదీ

పాత్రలు శుభ్రం చేయడం, వంటచేయడం చేసేవాడిని



దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ తాను యువకుడిగా ఉన్నప్పుడు చేసిన పనుల గురించి కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. హ్యూమన్స్ ఆఫ్ బాంబే అనే ఫేస్‌బుక్ పేజీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలను గుర్తు తెచ్చుకున్నారు. తాను యువకుడిగా ఉన్న పుడు ఏటా దీపావళి సమయంలో ఐదు రోజుల పాటు అడవిలోకి వెళ్లిపోయేవాడినని, ఎవ్వరూ లేని చోటుకు వెళ్లి ప్రశాంతంగా గడిపేవాడినని చెప్పారు. దీనికోసం స్వచ్ఛమైన నీరు ఉన్న చోటును ఎంచుకునేవాడినని, సరిపడా ఆహారం తీసుకెళ్లేవాడినని చెప్పుకొచ్చారు. రేడియో, దినపత్రికలు ఏమీ లేకుండా గడిపేవాడిన్నారు. అది తనను తాను మెరుగుపరుచుకోవడానికి ఎంతో ఉపయోగపడిందన్నారు. అప్పట్లో టీవీ, ఇంటర్నెట్ లేవని చెప్పారు. బిజీ జీవితాలకు దూరంగా అలా గడపడం చాలా హాయిగా అనిపించేదని చెప్పారు. రోజువారీ హడావుడి జీవితాలకు విరామం ఇచ్చి.. కొంత సమయం మీతో మీరు గడిపితే అది ఎంతో ఉపయోగపడుతుందని మోదీ యువతకు సలహా ఇచ్చారు. అప్పుడే నిజమైన ప్రపంచంలో జీవించడం మొ దలుపెడతారన్నా రు. అప్పుడు మీపై మీకు నమ్మకం పెరుగుతుందని, ఇతరులు మీ గురించి ఏం చెప్తున్నారో అర్థం చేసు కోగలుగుతారని సూచించారు. మీకు మీరే ప్రత్యేకమని, ఎవరో ఏదో చేస్తారని ఎదు రుచూడొద్దని పేర్కొన్నారు. మోదీ ఈ ఇంటర్వ్యూ లో తన బాల్యం గురించి మాట్లాడారు. పదిహేడేళ్ల వయసులో రెండు సంవత్సరాల పాటు హిమాలయాల కు వెళ్లినట్లు తెలిపారు.'హిమాలయాల నుంచి వచ్చిన తర్వాత ఇతరులకు సేవ చేసేందుకు నా జీవితాన్ని ఉపయోగించాలనుకున్నాను. ఆ తర్వాత అహ్మదాబాద్ వెళ్లాను. పెద్ద నగరంలో జీవించడం అప్పుడే తొలిసారి. అక్కడ అప్పుడప్పుడూ మా అంకు ల్‌కు క్యాంటీన్‌లో సాయం చేసేవాడిని. అదే సమ యంలో ఆర్ఎస్ఎస్‌లో పూర్తిస్థాయి ప్రచారక్‌గా మారా ను. అప్పుడే ప్రజల జీవి తాల గురించి తెలుసుకోవడం ఆరంభించాను. ఇతరులతో కలిసి ఆర్ఎస్ఎస్ కార్యాలయం శుభ్రం చేసేవాడిని, టీ,ఆహారం తయారు చేయడం, పాత్రలు శుభ్రం చేయడం లాంటి అన్ని పనులు చేసేవాడినన్నారు.


సూర్యుడి ఎఫెక్ట్.. మ్యాచ్ నిలిపివేత

నేపియర్: భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న తొలి వన్డేకు వాతావరణం సహకరించడం లేదు. భోజన విరామం తర్వాత మైదానంలోకి వచ్చిన భారత బ్యాట్స్‌మెన్ అస్తమిస్తున్న సూర్యుడి కిరణాలను తట్టుకోలేకపోయారు. సూర్యరశ్మి నేరుగా కళ్లకు తగులుతుండటంతో ఆటగాళ్లు బంతులను ఎదుర్కోలేకపోయారు. దీంతో మ్యాచ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. సూర్యుడి కారణంగా మ్యాచ్‌ను నిలిపివేయాల్సి రావడం క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి కావొచ్చని అంపైర్లు అంటున్నారు. మరోవైపు భోజన విరామం ముందు దూకుడుగా ఆడిన కోహ్లీసేన.. బ్రేక్ అనంతరం తొలి వికెట్ కోల్పోయింది.

పదో ఓవర్‌లో బ్రేస్‌వెల్ వేసిన రెండో బంతికి రోహిత్ శర్మ గప్తిల్‌కి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో 10 ఓవర్లు ముగిసే సమయానికి టీమిండియా ఒక వికెట్ నష్టానికి 44 పరుగులు చేసింది. క్రీజులో ధావన్(29), కోహ్లీ(2) ఉన్నారు. భారత్ విజయానికి ఇంకా 114 పరుగులు కావాల్సి ఉంది.

పిట్టకొంచెం..కూత ఘనం

సముద్ర కాలుష్య నివారణలో పూణే బాలుని వినూత్న ఆవిష్కరణ




పూణే : మహారాష్ట్రలోని పూణేకు చెందిన 12 సంవత్సరాల బాలుడు వినూత్న ఆవిష్కరణతో ఔరా అనిపించాడు. సముద్రంలో కాలుష్యాన్ని తగ్గించి, సముద్ర జీవజాలాన్ని కాపాడేందుకు ఎర్విస్ పేరుతో నౌకను రూపొందించిన బాలుడు హాజీక్ ఖాజీ అందరి మన్ననలూ అందుకున్నాడు. తాను పలు డాక్యుమెంటరీలు చూసి సముద్ర జీవజాలంపై వ్యర్థాల ప్రభావాన్ని అర్థం చేసుకున్నానని, దీనికోసం ఏదైనా తలపెట్టాలని నిర్ణయించుకున్నానని ఖాజీ చెబుతాడు. ఆహారంలో మనం తీసుకునే చేప సముద్రంలోని ప్లాస్టిక్‌ను తింటుండటంతో మానవులపైనా ఈ ప్రభావం పడుతుందని, అందుకే తాను ఎర్విస్‌ను డిజైన్ చేశానని చెప్పుకొచ్చాడు. ఖాజీ రూపొందించిన ఈ నౌక సముద్ర జలాల్లో వ్యర్థాలను వేరు చేసి శుద్ధ జలాలు, జీవజాలాన్ని సముద్రంలోకి తిరిగి పంపుతుంది, వ్యర్థాలను ఐదు భాగాలుగా విడగొడుతుంది. టెడ్ఎక్స్, టెడ్ 8 వంటి పలు అంతర్జాతీయ వేదికలపై ఈ నౌక డిజైన్‌ను ఖాజీ ప్రపంచం ముందుంచగా పలువురు అంతర్జాతీయ మేధావులు, సంస్థలు అతడి ప్రతిభకు అబ్బురపడ్డాయి. ఇక ఎర్విస్ నౌక కింది భాగంలో ఉండే మెషీన్ సముద్రంలోని ప్లాస్టిక్‌ను సంగ్రహించి దాని పరిమాణం ఆధారంగా దాన్ని విడగొడుతుంది.సముద్ర జీవజాలాన్ని పరిరక్షిస్తూ, వ్యర్థాలను ఏరివేస్తూ సముద్రం నలుచెరుగులా ఈ నౌక సంచరిస్తుంది.

సముద్రంలో ప్లాస్టిక్ కాలుష్యం వల్ల జరిగే అనర్థాలు, ముప్పుపై ఖాజీ ప్రస్తుతం పలు రంగాలకు చెందిన వ్యక్తులు, సంస్థలతో కలిసి పనిచేస్తున్నారు. సముద్ర జీవజాలాన్ని కాపాడేందుకు పూనుకున్న పన్నెండేళ్ల బాలుడు హాజీక్ ఖాజీకి అందరూ హ్యాట్సాఫ్ చెబుతున్నారు.

ఎన్‌పీసీఐపై ఆర్బీఐ ఆందోళన

దిల్లీ: నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కార్పొరేషన్ దేశంలోని చెల్లింపు సేవలపై గుత్తాధిపత్యం సాధిస్తోందని ఆర్‌బీఐ ఆందోళన చెందుతోంది. ఒక వేళ ఇదే పరిస్థితి ఏర్పడి ఆ సంస్థ ఏదైనా సాంకేతిక సమస్యల్లో చిక్కుకుంటే భారత్‌లోని రిటైల్ చెల్లింపు సేవలు కష్టమైపోతాయని భావిస్తోంది. ఇప్పటికే ఎన్‌పీసీఐ దేశంలోని సగానికి పైగా డిజిటల్ చెల్లిపులను పర్యవేక్షిస్తోంది. ఇటీవల దేశంలో చెల్లిం పు సేవలను కొన్ని సంస్థలకే పరిమితం చేయడంపై జరిగిన చర్చలో ఆర్‌బీఐ అభిప్రాయపడింది. కొన్ని రకాల చెల్లింపు సేవలకు నేషనల్ ఫైనాన్స్ స్విచ్, ఇమిడియట్ పేమెంట్‌సర్వీస్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వంటివి మాత్రమే ఉన్నాయి. ఈ రంగంలో



పోటీని, సృజనాత్మకతను ప్రోత్సహించాల్సి ఉందని పేర్కొంది. అత్యంత వేగంగా ఎదుగుతున్న ఈ రంగంలో కొత్త సంస్థల అవసరం చాలా ఉందని ఆర్‌బీఐ భావిస్తోంది." దేశ వ్యాప్తంగా చెల్లింపు సేవలను ప్రోత్సహించేందుకు రిజర్వుబ్యాంక్ ఈ రంగంలో కొత్త వారిని ప్రోత్సహిస్తుంది. రిటైల్ చెల్లింపు సేవలన్నీ ఒకే చోట కేంద్రీకృతం కాకుండా ఉండటమే ఆర్‌బీఐ లక్ష్యం. ఆర్థిక స్థిరత్వం దిశగా పురోగతి సాధించేందుకు కూడా పోటీ, సృజనాత్మకతను ప్రోత్సహించాల్సి ఉంది" ఆర్‌బీఐ ఒకనోట్‌లో పేర్కొంది.

పోర్టుల అభివృద్ధి దిశగా చైనా

వాషింగ్టన్,: హిందూ మహా సముద్రంలో సైనికాధిపత్యం కోసం చైనా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. సముద్ర తీర ప్రాంతా ల్లో పోర్టులను మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రయత్నిస్తోంది. ఇందుకు అనుగుణంగా వ్యూహాత్మకంగా ముందుకు సాగేందుకు కసరత్తులు ప్రారంభిస్తోంది. పాకిస్తాన్‌లోని గ్వాదర్, శ్రీలంకలోని హమ్‌బ్యాన్‌టోటా ప్రాంతాల్లో పోర్టులను అభివృద్ధి చేసే దిశగా చైనా వ్యూహాత్మంగా ముందుకు వెళ్తోందని పెంటగాన్ తెలిపింది. ఆయా ప్రాంతాల్లో తమ సైనిక పాటవాన్ని మరింత బలపరచుకునేందుకు తద్వారా అన్నింటా ఆధిపత్యం చెలాయిం చేందుకు ప్రయత్నాలు ప్రారంభిస్తోంది.

మహారాష్ట్రలో ఐసిస్ ఉగ్ర కలకలం

17ఏళ్ల యువకుడు సహా 9 మంది అనుమానితుల అరెస్టు



ముంబయి: మహారాష్ట్రలో ఉగ్ర కలకలం చెలరేగింది. ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న 9 మందిని మహారాష్ట్ర ఉగ్రవాద వ్యతిరేక బృందం(ఏటీఎస్) అరెస్టు చేసింది. వీరిలో 17ఏళ్ల యువకుడు కూడా ఉన్నాడు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉగ్రదాడులు జరిగే అవకాశముండటంతో నిఘా వర్గాలు రంగంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ఉగ్రవాద ముఠా ఐఎస్ఐఎస్‌తో సంబంధం ఉన్న కొందరు వ్యక్తులు రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు నిఘా వర్గాలకు సమాచారమందింది. దీంతో దర్యాప్తు సాగించిన మహారాష్ట్ర ఏటీఎస్ బృందాలు మంగళవారం రాత్రి నుంచి ముంబ్రా, ఠాణె, ఔరంగాబాద్ ప్రాంతాల్లో ఐదు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో ఉగ్రవాదులుగా అనుమానిస్తున్న 9 మందిని అరెస్టు చేసి విచారిస్తున్నారు. సోదాల్లో కొన్ని రసాయనాలు, మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, యాసిడ్ బాటిళ్లు, కత్తులు తదితర ఆయుధాలను గుర్తించి అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

జగన్ అవినీతి ఓ పెద్ద సబ్జెక్టు: యనమల

అమరావతి: కుంభకోణాలే వైకాపా అధ్యక్షుడు జగన్‌కు నవరత్నాలని ఏపీ ఆర్థిక మంత్రి మండిపడ్డారు. జగన్ నేరాలను కాపీకొట్టడం ఎవరి తరమూ కాదని ఆయన ఎద్దేవా చేశారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జగన్ అవినీతి ఒక సబ్జెక్టు అని యనమల వ్యాఖ్యానించారు. ఎమ్మార్, టైటానియం, వోక్స్ వ్యాగన్, మద్యం, ముగ్గురాయి, బాక్సైట్, ఇనుప ఖనిజం, వాన్‌పిక్, లేపాక్షి, జలయజ్ఞం.. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే జగన్ కుంభకోణాలకు అంతేలేదని యనమల ధ్వజమెత్తారు. రూ.లక్ష కోట్లు, 13 ఛార్జి షీట్లు, 16 నెలల జైలు.. ఇవి తప్ప జగన్ సాధించింది ఏముందని నిలదీశారు. పేదలకు పింఛన్ల పెంపు, కాపులకు 5శాతం రిజర్వేషన్లు, ఆటో డ్రైవర్లకు పన్ను తొలగించడం లాంటివి చేస్తే వైకాపా తమను నిందిస్తోందని మండిపడ్డారు. ట్రాక్టర్లపై పన్ను తొలగిస్తే విమర్శిస్తున్నారన్నారని దుయ్యబట్టారు. మంచి చేయడాన్ని వ్యతిరేకించే ఏకైక పార్టీ వైకాపా అని, సమాజానికి చెడు జరగాలని కోరే పార్టీ వైకాపా అన్నారు. పేదల సంక్షేమం పార్టీ తెలుగుదేశమని, ప్రజాధనం దోపిడి పార్టీ వైకాపా అన్నారు. నిర్మాణానికి తెదేపా నిదర్శనమైతే..., విధ్వంసానికి వైకాపా చిహ్నమని, అందుకే అన్నివర్గాల ప్రజలు తెదేపా వెన్నంటే ఉన్నాయంటూ యనమల వ్యాఖ్యానించారు.

మరో గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్‌కు సిక్కోలు సిద్ధం



శ్రీకాకుళం,జనవరి23,(న్యూస్‌లీడర్): -ఓటు హక్కు విలువ అమూల్యం. ఒక్క ఓటుతో జయాపజయాలను నిర్దేశించవచ్చు. ఓటుపైనే మన జీవనయానం ఆధారపడి ఉంది. ప్రజాస్వామ్యానికి పునాది అదే. ఈ నేపథ్యంలో ఓటర్లను చైతన్య పరిచేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం అనేక కార్యక్రమాల ను చేపడుతోంది. యువ ఓటర్లకు ఓటు విలువ తెలియజేసి వారిని ఆకట్టుకునేందుకు కలెక్టర్ కె.ధనంజయరెడ్డి పర్యవేక్షణ లో సంయుక్త కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధరబాబు నేతృత్వంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నాడు సిక్కోలు ఖ్యాతిని అంతర్జాతీయ పుటల్లోకి నమోదయ్యేలా వినూత్న రీతిలో నిర్వహించేందుకు నూతన ఆలోచనలతో ముందుకు సాగుతోంది. నాడు మానవ అశోకచక్రం... నేడు రెడీ టూ ఓటు ఆంగ్ల అక్షరాలతో కార్యక్రమం నిర్వహించి రికార్డు సాధించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఏటా సరికొత్త ఆలోచనలు

ఎన్నికల సంఘం లక్ష్యాన్ని యువతకు చేర్చడంలో జేసీ చక్రధరబాబు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతు న్నారు. గతంలో కూడా ప్రపంచ రికార్డు స్థాయి కార్యక్రమాలు చేపట్టారు. 2017లో 6500 మంది విద్యార్థులతో మానవ అశోక ధర్మచక్రం ప్రదర్శించి ప్రపంచ రికార్డు పుటల్లోకి సిక్కోలు ఖ్యాతిని నమోదు చేశారు. ఈ సారి 'రెడీ టు ఓట్' ప్రదర్శన చేపట్టారు. ఈ ఆలో చనకు అధికార యంత్రాంగం, విద్యాసంస్థల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు పూర్తి సహకారాన్ని అందించి కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఈమేరకు ఈ నెల 24న ఉదయం 10 గంటలకు రిహార్సల్ నిర్వహించనున్నారు. నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

8,050 మంది విద్యార్థులతో...

జాతీయ ఓటరు దినోత్సవం నాడు శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ (ఆర్ట్స్) కళాశాల మైదానంలో 8,050 మంది యువతతో రెడీ టు ఓట్ ప్రదర్శన, ప్రతిజ్ఞ చేపట్టనున్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తిలో 6,300 మంది విద్యార్థులతో ఓటరు అవగాహన ప్రతిజ్ఞ చేయించిన రికార్డును అధిగమించి సరికొత్త రికార్డును ఈ కార్యక్రమం ద్వారా నమోదు చేయనున్నారు. ఇదే కార్యక్రమంలో రాష్ట్ర గీతమైన 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ'ను 8,050 మంది యువతతో ఆలపిస్తూ మరో రికార్డు సొంతం చేసుకునేందుకు సన్నద్ధమవుతున్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి ఎంట్రన్స్ టెస్ట్

విజయనగరం, న్యూస్‌లీడర్ : విజయనగరం జిల్లాలోని 16 మోడల్ స్కూల్స్‌లో 2019-20 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశానికి మార్చి 31న జిల్లా వ్యాప్తంగా ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్టు విజయనగరం జిల్లా విద్యాశాఖాధికారిణి జి.నాగమణి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ఉదయం 9 నుంచి 11గంటలవరకు ఉంటుందన్నారు. దీనిలో దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు ఆన్‌లైన్‌ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. ప్రవేశ పరీక్ష ఐదవ తరగతిస్థాయిలో ఇంగ్లీషు/తెలుగు మీడంలో ఉంటుందన్నారు. ఈ పాఠశాలలో విద్యనభ్యసించడానికి ఎటువంటి ఫీజులు వసూలుచేయబడవని తెలిపారు. ఈ ప్రవేశానికి కొన్ని అర్హతలు ప్రకటిస్తూ వస్సు : ఓసీ, బీసీ కులాలకు చెందిన వారు 1-9-2007, 31-8-2009 మధ్య పుట్టినవారై ఉండాలని, ఎస్సీఎస్టీ కులాలవారు 1-9-2005, 31-8-2009 మధ్య పుట్టిన వారై ఉండాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు పమొందిన పాఠశాలలో నిరవధికంగా 2017-18, 2018-19 సంవత్సరాలు చదివి ఉండాలి. 2018-19విద్యాసం వత్సరంలో 5వతరగతిచదువుతూ ప్రమోషన్‌పొంది ఉండాలని చెప్పారు. దరఖాస్తు చేయడానికి ముందుగా వివరాలతో కూడిన సమాచార పత్రం వీక్షించడానికి www.cse.ap.gov.in/apms.ap.gov.in చూడాలన్నారు.


ట్రంప్‌వన్నీ విజయాలే



వాషింగ్టన్, : అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన రెండేళ్ల కాలంలో డొనాల్డ్ ట్రంప్ చారిత్రక ఫలితాలు సాధించారని వైట్‌హౌస్ ప్రకటించింది. జనవరి 20 నాటికి ట్రంప్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన సాధించిన విజ యాలను వివరించింది. అమెరికాను ఆర్థికంగా ముం దుకు తీసుకెళ్లారని 50లక్షల కొత్త ఉద్యోగాలను కల్పించడంతో పాటు, చైనా అనుసరిస్తున్న అసంబద్ధ వాణిజ్య విధానాలను కూడా ట్రంప్ ఎండగట్టారని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. ట్రంప్ విజయాల మాట ఎలా వున్నా, దేశీయంగా రాజకీయ విభేదాలు గతంలో ఎన్నడూ లేనంతగా ఈ రెండేళ్ల కాలంలో తీవ్రమైన విషయం గమనార్హం. గత నెల రోజులుగా అధికార రిపబ్లికన్‌లు ప్రతిపక్ష డెమోక్రాట్ల మధ్య మెక్సికో గోడ నిర్మాణానికి సంబంధించిన తలెత్తిన రాజకీయ సంక్షోభం అమెరికా ప్రభుత్వాన్ని అస్తవ్యస్తం చేసింది. ఈ వివాదాల జోలికి పోని వైట్‌హౌస్ కేవలం ట్రంప్ సాధించిన విజయాలపైనే దృష్టి పెట్టింది. ఏ విధంగా చూసినా ట్రంప్ రెండేళ్ల పదవీ కాలం అమెరికాకు ఎన్నో విజయాలను ఆర్జించి పెట్టింది.

ప్రపంచ స్థాయి లో అమెరికా నాయకత్వాన్ని బలోపేతం చేసిన ట్రంప్ సైనిక పరంగా కూడా దేశాన్ని శక్తివంతంగా మార్చారని వైట్‌హౌస్ తెలిపింది. వృద్ధి అనుకూల విధా నాల ద్వారా అమెరికా ఆర్థిక ప్రగతికి ట్రంప్ బలమైన బాటలు వేశారని, ఉపాధి అవకాశాలను ముమ్మరం చేశారని తెలిపింది.

చర్చలే శరణ్యం



న్యూయార్క్: దీర్ఘకాలంగా అపరి ష్కృతంగా ఉన్న సమస్యలను అర్థవం తమైన ద్వైపాక్షిక చర్చల ద్వారా పరి ష్కరించుకోవాలని భారత్, పాకిస్తాన్ లకు ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గట్టరస్ విజ్ఞప్తి చేశారు. ఈ రెండు దేశాల మధ్య సత్సంబంధాల సాధనకు అవసరమైన రీతిలో సహకరించేందుకు ఐరాస సిద్ధంగా ఉందని కూడా ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ రెండు దేశాల మధ్య పలు దఫాలుగా చర్చలు జరిగినప్పటికీ అవి అనుకున్న ఫలితాలను సాధించలేదని ఈ నేపథ్యంలో ఉభయ దేశాల నేతలు సుహృద్భావ రీతిలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. సీమాంతర ఉగ్రవాదానికి పాకిస్తాన్ స్వస్తి పలకాలని అంతవరకు తాము ఎలాంటి శాంతి చర్చలను జరిపే ప్రసక్తిలేదని భారత్ ఇప్పటికే తెగేసి చెబుతున్న విషయం తెలిసిందే. ఓ పక్క ఉగ్రవాదం, మరో పక్క శాంతి చర్చలు ఎంత మాత్రం పొసగవని పలు మార్లు భారత్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మాట్లాడిన ఐరాస జనరల్ సెక్రటరీ "భరత్, పాకిస్తాన్‌ల మధ్య శాంతి చర్చలు జరగడమన్నది అంతర్జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశం.

ఈ వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ రెండు దేశాలు ఫలితాలు సాధించే విధంగా చర్చల ప్రక్రియను చేపట్టాలి" అని తెలిపారు. 2016లో జరిగిన పాక్ ఉగ్రవాద దాడి అనంతరం పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ సర్జికల్ దాడులు జరిపిన తర్వాత ఈ రెండు దేశాల మధ్య ఇప్పటి వరకు ద్వైపాక్షిక చర్చలు అన్నవే జరగలేదు.

అక్కినేని కుమార్తెగా జన్మించడం వరం



నాగసుశీల

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానిక కళాభారతి ఆడిటోరియంలో స్వరసామ్రాట్ డాక్టర్ టి శరత్‌చంద్ర స్వర సారథ్యంలో తెలుగు సంగీత సాహిత్య వైభవం (పాటకు ముందు పద్యం- తెలుగుతల్లికి నైవేద్యం) కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వర్గీయ మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు తనయ నాగసుశీల ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రముఖ నటుడు అక్కినేని కడుపున పుట్టడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. తనతండ్రి నటించిన సినిమాల్లో సీతారామయ్యగారి మనుమరాలు తనకు ఎంతగానో నచ్చిన చిత్రమన్నారు. అనంతరం పలువురు గాయనీ గాయకులు సినీగీతాలానలు చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎఎన్నార్,ఘంటసాల, ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రతినిధి శోభాహైమవతి, ఘంటసాల ఆర్ట్స్ అకాడమీ గౌరవాధ్యక్షులు కుసుమ ప్రసాద్, ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎంఎస్‌రాజు, పృధ్వీరాజ్ఎ అంబేద్కర్ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి సుధాకర్, నిర్వాహకులు శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సెరెనా ఓటమి



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మరో సంచలనం నమోదైంది. అమెరికాకు చెందిన దిగ్గజ క్రీడాకారిణి సెరెనా విలియమ్స్ క్వార్టర్స్‌లో ఓటమి పాలైంది. టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన సెరెనా.. చెక్‌రిపబ్లిక్ క్రీడాకారిణి కరోలినా ప్లిస్కోవా చేతిలో ఓడిపోయింది. సెరెనాపై 4-6, 6-4, 5-7 తేడాతో ప్లిస్కోవా విజయం సాధించింది.

ఎంవీవీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పట్నం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త మన సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 6 గంటల నుండి ఫిషింగ్ హార్బర్ బుక్క వీధి వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి రమణమూర్తి గారు 24వ వార్డ్ ప్రెసిడెంట్ సన్యాసి రావు, రవి గురాజపు, సారిపల్లి రాజు, శేష రత్నం(వార్డ్ మహిళ ప్రెసిడెంట్) అరుణ(వార్డ్ మహిళ సెక్రెటరీ) రాజు, అనుమోల్ బీ నరసింగ్రావు, సత్యనారాయణ, మహేష్, సురేష్, రవీంద్ర భారత్, సతీష్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రిష్ కి మరో షాక్ తప్పదా!



మరో మూడు రోజుల్లో మణికర్ణిక తెరపైకి రానుంది. తొలుత క్రిష్ దర్శకత్వం వహించి మధ్యలో బయటికి వచ్చాక మిగిలింది కంగనా తన చేతుల్లోకి తీసుకుని పూర్తి చేసింది. అయితే కథను వక్రీకరించారని అందుకే సోను సూద్ తో పాటు తాను కూడా తప్పుకున్నానని క్రిష్ ఓ ఇంటర్వ్యూలో చెప్పడం ఇప్పటికే హాట్ టాపిక్ గా మారింది. మరో ముఖాముఖిలో కథకులు కం పర్యవేక్షకులు విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కంగనా సీనియర్ దర్శకులకు ఏ మాత్రం తీసిపోని రీతిలో బాధ్యతలు మోసిందని అవుట్ పుట్ చాలా బాగా వచ్చిందని ఓ రేంజ్ లో పొగిడేశారు. ఇప్పుడు ఎవరి మాట నిజమో తెలియాలంటే శుక్రవారం దాకా ఆగాల్సిందే. అయితే మణికర్ణికకు సంబంధించి ఎలాంటి సందడి కాదు కదా కనీసం మినిమం బజ్ కూడా కనిపించడం లేదు. అడ్వాన్స్ బుకింగ్స్ తెలుగు రాష్ట్రాల్లో నత్తనడకతో ఇవాళ మధ్యాన్నం నుంచి ఓపెన్ కాగా తెలుగు వెర్షన్ ఇంకా పెట్టనే లేదు. పోనీ నార్త్ లో మంచి క్రేజ్ ఉందా అంటే నవాజుద్దీన్ సిద్ధిక్ నటించిన థాకరేకె ఎక్కువ క్రేజ్ కనిపిస్తోంది. శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరే కథ కావడంతో అక్కడ భారీ వసూళ్లు వచ్చేలా ఉన్నాయి. ఒకరకంగా ఇది ప్రభావం చూపించేదే.

రెండవ పెళ్లికి సిద్ధమైన స్టార్ హీరో కుమార్తె



కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ చిన్న కుమార్తె సౌందర్య 2017వ సంవత్సరంలో అశ్విన్ రామ్ కుమార్ నుండి విడిపోయిన విషయం తెల్సిందే. ఏడు సంవత్సరాల సంసార జీవితం తర్వాత ఇద్దరి మధ్య వివాదం రావడం అది పెరిగి పెద్దదవ్వడంతో కలిసి జీవితం పంచుకోవడం కష్టమని నిర్ణయించుకుని విడాకులు తీసుకున్నారు. అశ్విన్ నుండి విడాకులు తీసుకున్న తర్వాత సౌందర్య కొన్నాళ్ల పాటు ఒంటరి జీవితాన్ని గడిపింది. ఆ సమయంలోనే ఆమెకు నటుడు మరియు వ్యాపారవేత్త అయిన విశాగన్ వినంగమూడితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారింది. విశాగన్ కూడా భార్యకు విడాకులు ఇచ్చి ఒంటరిగా ఉంటున్నాడు. ఇద్దరు కూడా రెండవ పెళ్లి వారే అవ్వడంతో పెద్దగా సమస్య ఏం లేకుండానే పెళ్లికి లైన్ క్లీయర్ అయ్యింది. ఇరు కుటుంబ సభ్యుల ఒప్పందంతో తాజాగా సౌందర్య మరియు విశాగన్ల వివాహ నిశ్చితార్థం జరిగింది. ఇక వీరి పెళ్లికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫిబ్రవరి 11న వీరి వివాహం కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రుల సమక్షంలో నిరాడంబరంగా జరుగబోతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తి అయ్యాయట. ఇద్దరు ఒకరిని ఒకరు అర్థం చేసుకుని పెళ్లికి సిద్ధం అయ్యారంటూ కుటుంబ సభ్యులు చెబుతున్నారు. వీరి పెళ్లి గురించి మీడియాలో పెద్దగా హడావుడి లేకుండా జాగ్రత్త పడుతున్నారు.

స్టార్ కిడ్స్ - త్రీ ఛీర్స్



ఈ మధ్య కాలంలో స్టార్ హీరోల మధ్య మంచి సుహృద్భావ వాతావరణం కనిపిస్తోంది. ఎన్టీఆర్ ఏఎన్ ఆర్ ల శకం తర్వాత మల్టీ స్టారర్ల తో పాటు హీరోల మధ్య వ్యక్తిగత కలయికలు బాగా తగ్గిపోయాయి. వాటిని బ్రేక్ చేస్తూ స్టార్ కిడ్స్ నడుం బిగించడం విశేషం. దీనికి శ్రీకారం చుట్టింది రాజమౌళి ఆర్ఆర్ఆర్ అయినప్పటికీ రామ్ చరణ్ జూనియర్ ఎన్టీఆర్ లతో పాటు మిగలినవాళ్ళు కూడా ఒక్కొక్కరుగా దోస్తీ కలుపుతున్నారు. బయటికి కనిపించకపోయినా కథానాయకుల మధ్య ఎంత ఘాడమైన స్నేహం ఉందో సోషల్ మీడియా పుణ్యమా అని తొందరగా తెలిసే అవకాశం కలుగుతోంది. ఇక ఇక్కడ పిక్ చూసారుగా. మిస్టర్ మజ్ను అఖిల్ తో తారక్ చరణ్ లు కలిసి ఎంత చక్కని ఫోజు ఇచ్చారో. ఒకళ్ళ చేతులను మరొకరు పెనవేసుకున్న తీరు గట్టిగా బిగించి పట్టుకోవడం చూస్తే ఎంత బాండింగ్ ఉందో మళ్ళీ వేరే చెప్పాలా. తారక్ ఆ వేడుకకు ముఖ్య అతిధిగా వెళ్ళాడు కాని చరణ్ అటెండ్ కాలేదు. మొత్తానికి ఇలాంటి పిక్స్ క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. ఆ మధ్య భరత్ అనే నేను ఈవెంట్ తర్వాత అచ్చం ఇదే తరహాలో మహేష్ బాబు దిగిన మల్టీ స్టారర్ పిక్స్ బ్లాక్ బస్టర్స్ అయ్యాయి. ఇప్పుడు మిస్టర్ మజ్ను వంతు వచ్చింది. తనతో అక్కినేని ఫ్యామిలీతో ఎంత గొప్ప అనుబంధం ఉందో ఆ వేడుక స్టేజి మీదే చాటి చెప్పిన తారక్ మరోవైపు చరణ్ తో ఉన్న పాత స్నేహాన్ని ఏకంగా సిల్వర్ స్క్రీన్ పైకి తీసుకోస్తున్నాడు. చరణ్ కూడా ఇలాంటి మీట్స్ పట్ల చాలా ఉత్సాహంగా కనిపిస్తున్నాడు. తనతో ఒక్కసారి ఫ్రెండ్ షిప్ చేస్తే చాలు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్న తరహాలో అందరిని కలుపుకుంటూ పోతున్నాడు. అందుకే శర్వానంద్-రానా-తారక్ ఇలా ఎవరిని కదిపినా స్నేహితుడిగా ఫస్ట్ చరణ్ పేరే చెబుతారు.

సింప్లి సిటీలో ఆయనకు ఆయనే సాటి



ఎవరైనా సింపుల్ గా ఉండే స్టార్ పేరు చెప్పమంటే సహజంగా అందరూ సూపర్ స్టార్ రజనీకాంత్ పేరు చెప్తారు. కానీ అది సరైన అభిప్రాయం కాదని కొద్దిరోజుల క్రితం రజనీనే స్వయంగా అన్నారు. చెన్నైలో అత్యంత ఖరీదైన ఏరియా పోయెస్ గార్డెన్లో ఇల్లు.. ఇంటినిండా లగ్జరీ కార్లు.. ఫైవ్ స్టార్.. సెవెన్ స్టార్ హెూటల్స్ లో బస చేయడం.. భోజనం చేయడం.. ఇది నా లైఫ్ స్టైల్.. నేను సింపుల్ ఏంటని అన్నారు. అయన సింపుల్ కాకపోతే మరి సింపుల్ గా ఉండే స్టార్ ఎవరు? పైన ఫోటో చూస్తే మనకు సమాధానం వెంటనే దొరుకుతుంది. ఆయనే పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణమూర్తి. అభిమానులు.. శ్రేయోభిలాషులు ఆయనను మూర్తన్నా అని ప్రేమగా పిలుచుకుంటారు. అయనకంటే సింపుల్ గా ఉండే సెలబ్రిటీని మనం భూతద్దం పెట్టి వెతికినా తీసుకురాలేం. విప్లవభావాలు.. సమసమాజస్థాపన.. (సామాజిక న్యాయం అనాలని ఉంది గానీ ఆ పదానికి విపరీత అర్థం వచ్చేసింది కాబట్టి వాడాలంటే భయం వేస్తోంది) ఇలాంటి కథాంశాలతో సినిమాలు తీస్తూ ప్రేక్షకుల ఆదరణ చూరగొన్నారు ఆయన. రీసెంట్ గా మూర్తన్న ఫోటో ఒకటి సామజిక మాధ్యమాలలో విపరీతంగా వైరల్ అయింది. ఈ ఫోటోలో ఆయన వైట్ అండ్ వైట్ డ్రెస్ లో ఒక సాధారణ వ్యక్తిలాగా కవర్ లో తెచ్చుకున్న భోజనాన్ని రైల్వే స్టేషన్లో ఒక పిల్లర్ ను ఆనుకుని ఉన్న అరుగుపై కూర్చుని తినటానికి రెడీ అవుతున్నాడు. నేను సెలబ్రిటీని అనే భావన ఆయనలో ఏమాత్రం లేదు. అసలు చుట్టుపక్కల ఎవరున్నారో ఏమాత్రం పట్టించుకోకుండా అయన ఇలా సింపుల్ గా ఉండడం నెటిజనులను క్లీన్ బౌల్డ్ చేసింది. మూర్తన్నపై .. అయన సింపుల్ నేచర్ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సినిమాల్లో నీతులు చెప్పి నిజజీవితంలో అందుకు విరుద్ధంగా ప్రవర్తించే ఘనులు ఉన్న ఈ కాలంలో ఇలాంటివారు కూడా ఉన్నారా అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

మైనస్ 2 డిగ్రీలలో రష్మిక మందన్



గత ఏడాది చలోతో ఓ బ్లాక్ బస్టర్ గీత గోవిందంతో ఓ ఇండస్ట్రీ హిట్ ని తన ఖాతాలో వేసుకున్న హీరోయిన్ రష్మిక మందన్నకు దేవదాస్ రూపంలో చిన్న ఝలక్ తగిలినా అదేమెంత పెద్ద ఎఫెక్ట్ ఇవ్వలేదు. నితిన్ తో వెంకీ కుడుముల దర్శకత్వంలో భీష్మ(వర్కింగ్ టైటిల్)కు కమిట్ అయిన రష్మిక అటుపక్క కన్నడ సినిమాలతో సైతం బిజీగా ఉంది. ఇటీవల అక్కడ స్టార్ హీరో దర్శన్ సరసన యజమాన అనే సినిమాలో జంటగా నటించింది. అందులో ఒందు ముంజానే అనే పాటను స్వీడన్ లో చిత్రీకరించారు. మంచు దట్టంగా కురుస్తూ అసలు మనుషులు కనిపించలేనంత పొగ కమ్ముకున్న వాతావరణంలో మైనస్ 2 డిగ్రీల చలిలో దీన్ని షూట్ చేసారట. యూనిట్ మొత్తం గజగజ వణుకుతున్నా దర్శన్ రష్మిక మందన్నలు మాత్రం దాన్ని పంటి కింద భరిస్తూ మోహంలో ప్రేమ ఎక్స్ ప్రెషన్స్ ని బాలన్స్ తప్పకుండ చూపించడం చూసి అందరూ షాక్ అయ్యారట. దీని గురించి రష్మిక మందన్న ప్రత్యేకంగా ఓ ఇంటర్వ్యూలో ప్రస్తావించింది. హరికృష్ణ-కుమార్ లి సంయుక్తంగా దర్శకత్వం దర్శకత్వం వహించిన ఈ సినిమాకు సంగీతం హరికృష్ణనే.

అడవి బాట పట్టబోతున్న మహేష్



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం తన 25వ చిత్రం 'మహర్షి'ని పూర్తి చేసే పనిలో ఉన్నాడు. చివరి దశ చిత్రీకరణలో ఉన్న 'మహర్షి' పూర్తి అవ్వగానే సుకుమార్ దర్శకత్వంలో మహేష్ మూవీ ఉండబోతుంది. ఇప్పటికే అందుకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ పూర్తయినట్లుగా సమాచారం అందుతోంది. సుకుమార్ గత చిత్రం గోదావరి నేపథ్యంలో 1980 కాలంలో తెరకెక్కించిన విషయం తెల్సిందే. రంగస్థలం బ్లాక్ బస్టర్ సక్సెస్ అయిన నేపథ్యంలో సుకుమార్ మరోసారి అదే పీరియాడిక్ నేపథ్యంలో మహేష్ బాబుతో సినిమా చేయాలని భావించాడు. తెలంగాణ రజాకార్ల సమయంలోని కథను మొదట మహేష్ బాబుకు సుకుమార్ చెప్పాడట. కాని రంగస్థలం వచ్చిన వెంటనే తాను కూడా అదే జోనర్ లో చేస్తే బాగుండదని దానికి తోడు చిరంజీవి సైరా కూడా అలాగే ఉండబోతున్న నేపథ్యంలో రజాకార్ల నేపథ్యంలోని కథను మహేష్ వద్దన్నాడు. దాంతో మహేష్ బాబు కోసం సుకుమార్ కొత్త కథను సిద్దం చేశాడు. ఈసారి కథను అడవి నేపథ్యంలో రెడీ చేశాడట. కథ ఎక్కువగా అడవిలోనే సాగుతుందని విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తోంది. సుకుమార్ చెప్పిన కథకు మహేష్ బాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంది. దాంతో ఈసారి చాలా జాగ్రత్తలు తీసుకుని మరీ ఈ కథను సిద్దం చేశాడు. ఆంధ్రప్రదేశ్ అడువుల్లో ఈ చిత్రం కథ సాగుతుందని రివేంజ్ థ్రిల్లర్ గా రూపొందబోతున్న ఈ చిత్రంను మే లేదా జూన్ లో పట్టాలెక్కించే అవకాశముందని తెలుస్తోంది.

కొరటాల ఒత్తిడితో కాస్త తగ్గిన చరణ్



మెగాస్టార్ చిరంజీవి 152వ చిత్రం కొరటాల శివ దర్శకత్వంలో అనే విషయం ఇప్పటికే కన్ఫర్మ్ అయ్యింది. తాజాగా ఆ చిత్రం గురించి కొణిదెల ప్రొడక్షన్స్ మరియు మ్యాట్నీ ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థలు కలిసి సంయుక్తంగా అధికారిక ప్రకటన చేయడం జరిగింది. కాని ఉన్నట్లుండి చిరు 152వ చిత్ర నిర్మాణ భాగస్వామిగా మ్యాట్నీ ఎంటర్ టైన్ మెంట్ చేరడం సినీ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యింది. చిరు మూవీని చరణ్ తన బ్యానర్‌లోనే నిర్మించాలని భావించినప్పటికి కొరటాల శివ ఒత్తిడితో మ్యాట్నీ ఎంటర్ టైన్ మెంట్స్ కు కొద్ది మొత్తంలో షేర్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

భారీ ఆఫర్ మిస్‌చేసుకుంది



గత ఏడాది కన్ను గీటి ముద్దుగన్ను పేల్చిన ప్రియా వారియర్ ఏ స్థాయిలో వైరల్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మలయాళి ముద్దుగుమ్మ ఒరు ఆదార్ లవ్ చిత్రంలోని ఆ రెండు సీన్స్ తో ప్రియా వారియర్ జాతీయ స్థాయిలో సెలబ్రెటీ అయ్యింది. ఒక్కసారిగా స్టార్ స్టేటస్ రావడంతో దాదాపు అన్ని సినీ ఇండస్ట్రీల నుండి నాకు పిలుపు వచ్చిందని తమ సినిమాల్లో నటించమంటే తమ సినిమాల్లో నటించమంటూ ముందుకు వచ్చారు. తెలుగు సినిమా నుండి కూడా తనకు చాలా ఆఫర్లు వచ్చాయంటూ ప్రియా వారియర్ తాజాగా పేర్కొంది. ప్రియా వారియర్ ఒరు ఆదార్ లవ్ చిత్రం ప్రేమికుల రోజు సందర్భంగా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ లో సందడి చేసిన ప్రియా వారియర్ మీడియాతో మాట్లాడుతూ తనకు వచ్చిన తెలుగు ఆఫర్స్ గురించి చెప్పుకొచ్చింది. తెలుగు నుండి ఎన్నో ఆఫర్లు వచ్చాయి అయితే వాటిలో ఎక్కువ శాతం చిన్న సినిమాలే ఉన్నాయి. తెలుగు నుండి వచ్చిన అతి పెద్ద ఆఫర్ అంటే అల్లు అర్జున్ నుండి వచ్చిందే. నా వీడియోలు వైరల్ అయిన కొన్ని రోజులకే అల్లు అర్జున్ గారి సినిమాలో చేయాలంటూ పిలుపు వచ్చింది. అయితే నేను 'ఒరు ఆదార్ లవ్' చిత్రం షూటింగ్ లో ఉండటం వల్ల అల్లు అర్జున్ గారి సినిమాను చేయలేక పోయానంది. మరోసారి ఆ ఛాన్స్ వస్తే మాత్రం తప్పకుండా చేస్తానంది. ఒరు ఆదార్ లవ్ చిత్రం ఫలితం తర్వాత తదుపరి చిత్రం విషయంలో నిర్ణయం తీసుకుంటానంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమకు చెందిన కొందరు దర్శకులు కథలు చెప్పారని వాటి గురించి ఆలోచిస్తు న్నానంటూ చెప్పుకొచ్చింది.

చేయి విరగొట్టుకున్న హన్సిక



కెరీర్ ప్రారంభంలో తెలుగులో స్టార్ హీరోలతో చెప్పుకోదగ్గ సినిమాలు చేసిన యాపిల్ బ్యూటీ హన్సిక తర్వాత కోలీవుడ్ లో సెటిల్ అయిపోయింది. అక్కడ వరసగా హిట్స్ దక్కడంతో ఏకంగా గుడి కట్టించుకునే రేంజ్ లో ఫాలోయింగ్ తెచ్చుకుంది. అక్కడ ఇలా పిచ్చిగా ఆరాధించడం మామూలే కానీ బయటి హీరోయిన్ ని నెత్తినెక్కించుకోవడం చాలా అరుదు. టాలీవుడ్ లో సినిమాలు తగ్గించుకున్న హన్సిక ప్రస్తుతం సందీప్ కిషన్ సరసన నాగేశ్వర్ రెడ్డి దర్శకత్వంలో తెనాలి రామకృష్ణ ఎల్ ఎల్ బి కమిట్ అయ్యింది. తమిళ్ లో రెండు మూడు ప్రాజెక్ట్స్ ఉన్నప్పటికీ అందరి దృష్టి మహా మీదే ఉంది. తాజాగా ఈ మహా షూటింగ్ లో హన్సిక గాయపడి చేయి విరగొట్టుకుంది. ఒక యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేస్తుండగా కాలు జారీ కింద పడి చేతి డ్యామేజ్ చేసుకుంది. ఆ సీన్ లో పిల్లిమొగ్గలు వేయాల్సిన సీన్ ఉండటం వల్లే ఈ చిక్కు వచ్చినట్టు సమాచారం. ప్రాథమిక చికిత్స అనంతరం రెస్ట్ తీసుకోవాలని డాక్టర్లు సూచించగా కొంత విరామం తరువాత చేయితో అవసరం లేని సన్నివేశాలు పూర్తి చేసుకుని వెళ్ళిపోయిందట.

ఆ ఆలోచనే లేదు



సినిమా ఇండస్ట్రీ వారు రాజకీయాల్లోకి వెళ్లడం కొత్తేం కాదు. ఎప్పటి నుండో సినిమా ఇండస్ట్రీ వారు రాజకీయాల్లోకి వెళ్లి కొందరు సక్సెస్ అవ్వగా మరి కొందరు మాత్రం జనాల్లో రాణించలేక మళ్లీ వెండి తెరపై జనాలను అలరిస్తూ వస్తున్నారు. పార్లమెంటు ఎన్నికలు జరిగే ప్రతిసారి కూడా బాలీవుడ్ నుండి రాజకీయాల్లోకి ఎంట్రీ ఎవరో ఒకరు ఉంటూనే ఉంటారు. ఈసారి బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ కాంగ్రెస్ తరపున పోటీ చేయబోతున్నట్లుగా మీడియాలో వార్తలు వచ్చిన విషయం తెల్సిందే. బోపాల్ నుండి కరీనా కపూర్ తో పోటీ చేయించేందుకు కాంగ్రెస్ వారు ప్రయత్నాలు చేస్తున్నారంటూ జాతీయ మీడియాలో కూడా వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆమె అభిమానుల్లో చర్చ మొదలైంది. ఈ సమయంలో కరీనా కపూర్ తన గురించి మీడియాలో వస్తున్న వార్తలపై క్లారిటీ ఇచ్చింది. అసలు తాను రాజకీయాల గురించి ఆలోచించిందే లేదని తనకు రాజకీయాలపై ఆసక్తి లేదని పేర్కొంది. ప్రస్తుతానికైతే ఆ ఆలోచన లేదని నన్ను ఎవరు కూడా రాజకీయాల్లోకి రావాలని ఆహ్వానించలేదు ఏ పార్టీ వారు నన్ను సంప్రదించలేదంది. ప్రస్తుతం తన దృష్టి మొత్తం కూడా సినిమా ఇండస్ట్రీ పైనే ఉందని తాను మరే విషయాల గురించి ఆలోచించడం లేదు. రాజకీయాల్లో రాణించాలనే తపన నాకు లేదని క్లారిటీగా చెప్పింది. భవిష్యత్తులో ఎలా ఉంటుందో అంటూ ఈమె వ్యాఖ్యలు చేయడంతో ఖచ్చితంగా ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాకున్నా వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో అయినా కరీనా కపూర్ బరిలో దిగనుందేమో అనిపిస్తోంది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**